నవతెలంగాణ

ఆదిలాబాద్

గురువారం | జనవరి 30, 2025 | www.navatelangana.com

లలిత సంగీతంలో ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణత

నవతెలంగాణ-ఆదిలాబాద్

జైనథ్ మండలం కూర గ్రామానికి చెందిన గట్ల స్వామి లలిత సంగీతంలో ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణత సాధించాడు. జిల్లా యువజన సర్వీసుల శాఖ అధికారి వెంకటేశ్వర్లు, గురువు మల్లెల కబీర్‌దాస్ స్వామిని అభినందించారు. టైలర్ వృత్తి చేసే ఈయనకు పాటలు పాడడం ఇష్టం. పాఠశాలలో చదువుతున్నప్పుడు దేశభక్తి గీతాలు పాడి ఉపాధ్యాయుల ప్రశంసలు అందుకునేవాడు. సంగీతం నేర్చుకోవాలనే ఆసక్తితో మల్లెల కబీర్‌దాస్ దగ్గర సంగీతంలో శిక్షణ పొందాడు. పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీ హైదరాబాద్‌లో పరీక్ష రాసి లలిత సంగీతంలో ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణుడయ్యాడు.



రిమ్మలో నువ్వు విత్తనాలు పంపిణీ

నవతెలంగాణ-సిరికొండ

మండలంలోని రిమ్మ గ్రామంలో బుధవారం ట్రైబల్ సబ్ ప్లాన్‌లో భాగంగా వ్యవసాయ పరిశోధన స్థానం జగిత్యాల అఖిల భారత నువ్వుల సమన్వయ పరిశోధన వారి ఆధ్వర్యంలో గిరిజన రైతులకు నువ్వుల విత్తనాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్తలు డాక్టర్ పద్మజ, డాక్టర్ బలరాం మాట్లాడారు. రబీ పంటలో తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆదాయం వస్తుందన్నారు. చిరు ధాన్యాలను కూడా రైతులు పండించాలని తెలిపారు. కార్యక్రమంలో పరిశోధన సంస్థ డాక్టర్‌లు శ్రీధర్, రాజేందర్‌రెడ్డి, మండల వ్యవసాయ అధికారి శ్రద్ధ, ఎంపిడిఓ రవీందర్, ఏఈఓలు రోషిణి, ప్రవీణ్, మాజీ సర్పంచ్ అనిల్, రైతులు పాల్గొన్నారు.



పల్లెదారులకు మహర్దశ..!

- జిల్లాలో రూ.67.69కోట్లు మంజూరు చేసిన ప్రభుత్వం
- అధ్వాన్నంగా..గుంతలుగా ఉన్న రోడ్లకు మరమ్మతులు
- టెండర్లు పిలిచి పనులు ప్రారంభించేందుకు సన్నాహాలు
- గ్రామీణులకు దూరం కానున్న రహదారి కష్టాలు

ఇన్నాండ్లు అధ్వాన్నంగా ఉన్న పల్లెదారులకు మహర్దశ పట్టనుంది. ప్రభుత్వం జిల్లాలో కొన్ని పంచాయతీరాజ్ రోడ్లను బాగు చేసేందుకు నిధులు మంజూరు చేసింది. ఇప్పటికే ఆయా ప్రాంతాలకు వెళ్లేందుకు రోడ్డు ఉండి..మరమ్మతులకు గురికావడం.. కంకర తేలిపోయి అధ్వాన్నంగా ఉన్న వాటిని బీటీ వేసి బాగు చేయాలని నిర్ణయించింది. ఇందుకు జిల్లావ్యాప్తంగా మూడు నియోజకవర్గాలకు గాను రూ.67.69కోట్ల నిధులను మంజూరుచేసింది. మెయింటెన్స్ రూరల్ రోడ్స్(ఎంఆర్ఆర్) కింద వీటిని మంజూరు చేసింది. త్వరలోనే టెండర్లు పిలిచి పనులు ప్రారంభించేందుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. మరోపక్క ఈ రోడ్లు బాగాలేకపోవడంతో ఆయా గ్రామాలకు వెళ్లేందుకు ప్రజలు తీవ్ర తిప్పలు పడ్డారు. ప్రమాదాలకు గురైన సందర్భాలున్నాయి. తాజాగా నిధులు మంజూరుకావడంతో ఆ పల్లెలకు రహదారి కష్టాలు తీరనున్నాయనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

నవతెలంగాణ- ఆదిలాబాద్ ప్రాంతీయ ప్రతినిధి

జిల్లాలో పల్లెవాసులకు రహదారి కష్టాలు దూరం కానున్నాయి. గతంలో వేసిన పలు రోడ్లు ప్రస్తుతం అధ్వాన్నంగా మారాయి. బీటీ తేలిపోయి..మోకాళ్ల లోతు గుంతలు పడటంతో ఆయా గ్రామాలకు రాకపోకలు సాగించాలంటే తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా గర్భిణీలు, అనారోగ్యంతో బాధపడుతున్న వారు ఆస్పత్రులకు వెళ్లాలన్నా ఇబ్బందులు ఎదురయ్యేవి. తాజాగా కాంగ్రెస్ ప్రభుత్వం ఇలాంటి రోడ్లను బాగు చేయాలని సంకల్పించాయి. గత ప్రభుత్వం పల్లెలకు వెళ్లేందుకు అనేక రోడ్లు నిర్మించగా.. ఇందులో కొన్ని మరమ్మతులకు గురికావడం.. మరికొన్ని కొత్తగా చేపట్టాల్సినవి ఉన్నాయి. తాజాగా ప్రభుత్వం పంచాయతీరాజ్‌శాఖ ఆధ్వర్యంలో వీటిని బాగు చేసేందుకు నిధులు మంజూరుచేసింది. 28పనులకు గాను 93.63కి.మి మేర వీటిని నిర్మించనున్నారు. త్వరలోనే వీటికి టెండర్లు పిలిచి పనులు ప్రారంభించేందుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు.

మారుమూల పల్లెలకే ప్రాధాన్యం..!

ప్రభుత్వం పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో చేపట్టనున్న ఈ రోడ్ల మరమ్మతు పనుల్లో అధికంగా మారుమూల ప్రాంతాలకే అధిక ప్రాధాన్యం ఇచ్చినట్లు కనిపిస్తోంది. ఆర్అండ్‌బీ, జాతీయ రహదారి నుంచి ఆయా పల్లెలకు వెళ్లే రోడ్లతో పాటు ఏజెన్సీ ప్రాంతంలోని రోడ్లను సైతం బాగు చేయాలని సంకల్పించింది. ఆదిలాబాద్ నియోజకవర్గంలోని ఆదిలాబాద్ రూరల్, బేల, జైనథ్ మండలాల్లో 19.06కి.మి రోడ్లకుగాను రూ.10.37కోట్లు, బోథ్ నియోజకవర్గంలోని గుడిహత్నూర్, నేరడిగొండ, బోథ్, మండలాల్లో చేపట్టనున్న 12కి.మిల రోడ్లకు గాను రూ.15.30కోట్లు, ఖానాపూర్ నియోజకవర్గంలోని ఇంద్రవెల్లి, ఉట్నూర్ మండలాల్లో 53.57కి.మి మేర రోడ్లకు గాను రూ.36.31కోట్లు మంజూరు చేయగా..ఆసిఫాబాద్ నియోజకవర్గంలోని నార్నూర్, వాంకిడి మండలాల్లో 9కి.మి మేర నిర్మించేందుకు రూ.5.71కోట్లు మంజూరు చేసింది. ఇందులో ఖానాపూర్ నియోజకవర్గానికే అధిక ప్రాధాన్యం ఇచ్చినట్లు కనిపిస్తోంది. ఆయా నియోజకవర్గాల పరిధిలోని మారుమూల ప్రాంతాలకే ప్రాముఖ్యత ఇచ్చినట్లు తెలుస్తోంది.

ఈ చిత్రంలో కనిపిస్తున్నది ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి, ఉట్నూర్ మండలాల పరిధిలోని దొడంద నుంచి గట్టెపల్లి వరకు వెళ్లే రోడ్డు. 8.50కిలోమీటర్ల ఈ రోడ్డును రూ.5.60కోట్లతో బీటీ వేసి బాగు చేయనున్నారు.



ఆసిఫాబాద్ నియోజకవర్గంలోని నార్నూర్ మండలం తాడిహత్నూర్ నుంచి గుంజాల వరకు కిలోమీటర్ మేర నిలిచిపోయిన రోడ్డు పనులను రూ.73లక్షలతో బాగు చేయనున్నారు.



బోథ్ నియోజకవర్గంలోని నేరడిగొండ మండలం జాతీయ రహదారి నుంచి తర్నం(కె) వరకు 3కిలో మీటర్ల మేర రోడ్డును రూ.1.95కోట్లతో మరమ్మతులు చేయనున్నారు.



త్వరలోనే టెండర్లు పిలుస్తాం : రాథోడ్ శివరాం, ఈఈ. పంచాయతీరాజ్

జిల్లాలోని గ్రామీణ రోడ్లకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. 93.69కిలోమీటర్ల గాను రూ.67.69కోట్లను మంజూరుచేసింది. వీటికి త్వరలోనే టెండర్లు పిలిచి పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకుంటాం.

జాన్‌వెస్లీకి విప్లవాభినందనలు

నవతెలంగాణ- ఆదిలాబాద్‌టౌన్

సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శిగా నూతనంగా ఎన్నికైన కష్టజీవుల ముద్దుబిడ్డ జాన్‌వెస్లీకి, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడిగా ఎన్నికైన పార్టీ జిల్లా ఇన్‌చార్జి బండారు రవికుమార్, రాష్ట్ర కమిటీలో చోటు లభించిన జిల్లాకు చెందిన పూసం సచిన్‌కు సీపీఐ(ఎం) ఆదిలాబాద్ ఏరియా కమిటీ విప్లవ అభినందనలు తెలిపింది. ఈ మేరకు ఏరియా కమిటీ కార్యదర్శి లంక రాఘవులు, సభ్యులు ఎస్.స్వామి, కె.ఆశన్న, ఎం.గంగన్న ప్రకటన విడుదల చేశారు. కార్మికులు, రైతులు, ప్రజల పక్షాన పోరాటం చేసి పార్టీ పరంగా భవిష్యత్తులో మరిన్ని పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు.

అసత్య ప్రచారాలు మానుకోవాలి

నవతెలంగాణ-ఖానాపూర్

ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జుపై బీఆర్ఎస్ నాయకులు కావాలని ఫోన్ చేసి రెచ్చగొట్టే మాటలు మాట్లాడే విధంగా వీడియో క్లిప్ పెట్టి సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు చేస్తున్నారని ఆదివాసీ కాంగ్రెస్ పార్టీ జిల్లా చైర్మన్ బాణావత్ గోవింద నాయక్ అన్నారు. బుధవారం స్థానికంగా విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఎమ్మెల్యే పై అసత్య ప్రచారాలు చేసిన వ్యక్తిపై, అతనికి సహకరిస్తున్న బీఆర్ఎస్ నాయకులను గుర్తించి అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.

జన్నారం: ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ పై సోషల్ మీడియాలో అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిని అరెస్టు చేయాలని తుడుందెబ్బ జిల్లా కార్యదర్శి మండాడి జ్ఞానేశ్వర్ అన్నారు. బుధవారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో మీడియాతో మాట్లాడారు. ఎమ్మెలే పై దుష్ప్రచారం చేయడం తగదన్నారు. బాధ్యులను పట్టుకొని వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఒక ఆదివాసి ఎమ్మెల్యే కావడంతో జీర్ణించుకోలేక ఇలాంటి అసత్య ప్రచారాలు చేస్తున్నారన్నారు. కారకులను గుర్తించి పట్టుకొని అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఇందులో ఆదివాసి సంఘ నాయకులు హనుమంతరావు, కనక ధర్మారావు, మర్సకోల వసంత్, ఆత్రం ప్రకాష్, పూసం సోనేరావు పాల్గొన్నారు.

ఉరేసుకొని యువకుడు ఆత్మహత్య

నవతెలంగాణ-సారంగాపూర్

మండలంలోని చించోలి(బి) గ్రామానికి చెందిన కొంతం రమేష్(22) అనారోగ్యంతో బాధపడుతూ ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఎస్ఐ సాయికుమార్ తెలిపిన వివరాల ప్రకారం...రమేష్ కొంతకాలంగా ఫైల్స్‌తో బాధపడుతున్నాడు. మూడు నెలల కిందట ఆపరేషన్ చేయించుకున్నా నయం కాలేదు. మనస్థాపానికి గురై బుధవారం రేకుల షెడ్డులో లుంగీతో ఉరేసుకున్నాడు. కుటుంబీకుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డ వ్యక్తి మృతి

తల్లి మందలించిందని పురుగులమందు తాగి ఆత్మహత్యాయత్నం చేసిన బోరింగ్‌తండాకు చెందిన జాదవ్ సంజీవ్(22) బుధవారం మృతి చెందాడు. యువకుడు మద్యానికి బానిసై పనీపాట లేకుండా తిరుగుతుండడంతో తల్లి మందలించింది. దీంతో మంగళవారం చేనులో పురుగులమందు తాగాడు. అపస్మారక స్థితిలో ఉండగా కుటుంబీకులు నిర్మల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందాడు. తల్లి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై సాయికుమార్ తెలిపారు.

గైర్హాజరు విద్యార్థులపై దృష్టి పెట్టాలి : డీఈఓ రామారావు

నవతెలంగాణ-నిర్మల్‌టౌన్

గైర్హాజరు విద్యార్థులపై దృష్టి పెట్టాలని డీఈఓ రామారావు అన్నారు. బుధవారం ఆయన నిర్మల్ రూరల్ మండలంలోని అనంతపేట ఉన్నత పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరుపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. గైర్హాజరయ్యే విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. పదవ తరగతి విద్యార్థులకు ప్రతిరోజు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని, ఇప్పటి నుండి సెలవు రోజుల్లో కూడా ప్రత్యేక తరగతులు నిర్వహించాల్సి ఉంటుందని సూచించారు. అదేవిధంగా పదవ తరగతి విద్యార్థులకు అన్ని సబ్జెక్టుల సిలబస్ ఈ నెల 31లోగా పూర్తి చేయాలని సూచించారు. తదుపరి ఎక్కువగా స్లిప్ పరీక్షలు నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు గణేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పీడీఎస్‌యూ రాష్ట్ర జనరల్ కౌన్సిల్ పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-నిర్మల్‌టౌన్

భద్రాచలంలో ఫిబ్రవరి 4, 5 తేదీల్లో నిర్వహించే పీడీఎస్‌యూ రాష్ట్ర జనరల్ కౌన్సిల్ పోస్టర్లను జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో బుధవారం పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు వి.మహేందర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో బీజేపీ ప్రభుత్వం, రాష్ట్రంలో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం విద్యారంగా అభివద్ధిని పూర్తిగా విస్మరించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో రూ.7500 కోట్ల స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయకపోవడంతో లక్షలాది మంది పేద విద్యార్థులు ఆర్థికపరమైన అవస్థలు పడుతున్నారన్నారు. విద్యారంగంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకువస్తున్న విద్యార్థి వ్యతిరేక సంస్కరణలపై రాష్ట్ర జనరల్ కౌన్సిల్లో ప్రతినిధుల సమక్షంలో సమగ్రంగా చర్చించి, ప్రభుత్వ విద్యారంగాన్ని పరిరక్షించుకోవడానికి భవిష్యత్ కార్యాచరణను ప్రకటించటం జరుగుతుందన్నారు. విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు పవార్ కిరణ్, నాయకులు విక్రమ్, నితిన్, అద్విత్, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులను పరీక్షలకు సన్నద్ధం చేయాలి

నవతెలంగాణ-తాండూర్

రానున్న వార్షిక పరీక్షలకు విద్యార్థులను సన్నద్ధం చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి యాదయ్య అన్నారు. బుధవారం మండల విద్యావనరు కేంద్రంలో ఉపాధ్యాయులకు దిశా నిర్దేశం చేశారు. వార్షిక పరీక్షలు సమీపిస్తున్న తరుణంలో విద్యార్థులను పరీక్షల్లో రాణించే విధంగా తీర్చిదిద్దాలన్నారు. విద్యార్థుల ప్రగతి నివేదికల ఆధారంగా వెనుకబడిన విద్యార్థులు పురోగతి సాధించేలా కృషి చేయాలన్నారు. మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం అందించాలన్నారు. ఎండీఎం బిల్లుల విషయమై ఎంఈఓ మల్లేశంను వివరణ కోరారు. అనంతరం మాదరం ప్రాథమిక పాఠశాలను సందర్శించి విద్యార్థుల ప్రగతిని పరిశీలించారు. ఆయన వెంట హెచ్ఎం శ్రీనివాస్ ఉన్నారు.

కార్మికులను ఇబ్బంది పెడితే సహించం

నవతెలంగాణ-నేరడిగొండ

వేతనాల్లో కోతల పేరిట టోల్ ప్లాజా కార్మికులను కాంట్రాక్టర్ ఇబ్బంది పెడితే చూస్తూ ఊరుకోబోమని కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆడే గజేందర్, బీజేపీ మండల అధ్యక్షుడు సాబ్లే సంతోష్ సింగ్ హెచ్చరించారు. బుధవారం టోల్ ప్లాజా కార్మికులు కాంగ్రెస్, బీజేపీ నాయకులను కలిసి సమస్యను వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టోల్ ప్లాజా కార్మికులకు అండగా ఉంటామని తెలిపారు. కాంట్రాక్టర్ వైఖరి మార్చుకుని యథాతథంగా జీతాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో తదుపరి పరిణామాలకు కాంట్రాక్టరే బాధ్యత వహించాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టోల్ ప్లాజా కార్మిక నాయకులు బాక్రే శేఖర్, రాజేందర్ రెడ్డి, దీపక్, రాజేశ్వర్, మనోజ్, రోల్ మామడ టోల్ ప్లాజా ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షుడు నక్క లక్ష్మణ్, ఉపాధ్యక్షుడు రాజశేఖర్, కార్మికులు, గోవన్‌సింగ్, రాజేశ్వర్, నరేష్, పండుగ చంద్ర శేఖర్ ఉన్నారు.

నాగోబా జాతర ఆరంభం

- అర్ధరాత్రి కొత్త కోడళ్ల భేటింగ్



నవతెలంగాణ-ఇంద్రవెల్లి

తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర పండుగగా గుర్తించిన కేస్లాపూర్‌లోని నాగోబా జాతర మంగళవారం అర్ధరాత్రి నిర్వహించిన మహా పూజతో ఆరంభమైంది. అనంతరం కొత్తకోడళ్ల భేటింగ్(పరిచయ వేదిక) నిర్వహించారు. నాగోబా పూజ రోజున మెస్రం కోడళ్లు దినమంతా కఠిన ఉపవాస దీక్ష చేపట్టారు. అనంతరం అర్ధరాత్రి నాగోబా సన్నిధిలో పెళ్లైన మెస్రం కోడళ్లను తమ తమ కుల పెద్దల ఆశీర్వాదం (పాదాభివందనం) తీసుకున్నారు. ఈ సందర్భంగా నుదుటి వరకు తెల్లటి వస్త్రాన్ని ధరించారు. ఈ ఏడాది మొత్తం 54 జంటలు భేటింగ్ అయ్యారు. అనంతరం నాగోబాను దర్శించుకున్నారు. భేటింగ్‌లో పాల్గొన్న తర్వాత నాగోబా దర్శనానికి అర్హులవుతారు. అంతవరకు దైవ దర్శనం నిషేధం. నాగోబా సన్నిధిలో భేటింగ్ అయిన తర్వాతే మెస్రం కోడళ్లుగా స్వీకరించడం వారి సాంప్రదాయం.

గోవాడ్‌లో ప్రత్యేక పూజలు

పూజల అనంతరం గోవాడ్‌లో బస చేసిన మెస్రం వంశీయులు 22కితాల(వర్గాలు) వారీగా పొయ్యిలు ఏర్పాటు చేశారు. ప్రతి కుటుంబం నుంచి సేకరించిన దంపుడు బియ్యం, పెసర, శనగ పప్పు, బెల్లం, ఆవు పాలతో నైవేద్యాన్ని సమర్పించి సాంప్రదాయ పూజలు చేశారు. ఈ పూజల్లో మెస్రం కోడళ్ల పాత్ర కీలకం. అనంతరం జొన్న గటకతో వండిన ప్రసాదంతో ఉపవాస దీక్షను విరమింపజేశారు. ఈ జాతరకు జిల్లా ప్రజలే గాక మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌ఘడ్ నుంచి భక్తులు వస్తున్నారు.





ఉపాధ్యాయ అభ్యర్థులకే అవకాశం కల్పించాలి



ఖానాపూర్ : ఉపాధ్యాయ అభ్యర్థులకే మాత్రమే చట్టసభల్లో ఎమ్మెల్సీగా అవకాశం కల్పించాలని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ టీఎస్‌సీపీఎస్‌ఈయు అభ్యర్థి తిరుమల్‌రెడ్డి చిన్నారెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని ప్రెస్‌క్లబ్‌లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ 2004 నుండి 2024 వరకు రాష్ట్రంలో కొనసాగుతున్న ఈ స్కీం ఉపాధ్యాయులకు ఉపద్రవంగా మారిందన్నారు. ఇదే ప్రధాన ఎజెండాగా సీపీఎస్ రద్దు కోసం ఈ ఎన్నికల్లో పోటీ చేస్తున్నానని పేర్కొన్నారు. అంబేద్కర్ చట్టసభల్లో మేధావులుగా ఒక ఉపాధ్యాయులకు మాత్రమే మండలిలో అవకాశం కల్పించారన్నారు. జాతి నిర్మాణంలో ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దే ఉపాధ్యాయులు పాలకులకు సరైన సలహాలు, సూచనలు ఇస్తారనే ఉద్దేశంతో ఉపాధ్యాయులకు కల్పించిన ఈ అవకాశాన్ని కొందరు డబ్బుతో అభ్యర్థులుగా రావాలని విశ్వప్రయత్నాలు చేస్తున్నారని తెలిపారు. తాను ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో 37 సంవత్సరాలుగా ఉపాధ్యాయునిగా విధులు నిర్వర్తిస్తున్నానని తెలిపారు. విద్యా రంగలో ఉన్న సమస్యలు ఉపాధ్యాయులకు మాత్రమే అవగాహన ఉంటుందని, చట్టసభల్లో ఉపాధ్యాయులకు మాత్రమే అవకాశం కల్పించాలని అన్నారు. సీపీఎస్‌ను రద్దుచేసి ఓపీసీని తీసుకొచ్చేందుకు ఈ సారి రాజీనామాకు కూడా సిద్ధమని తెలిపారు. ఓ ప్రధాన సంఘం అభ్యర్థి గెలిపిస్తే సీపీఎస్‌ను రద్దు చేస్తానని కల్లబొల్లి కబుర్లు చెప్తున్నారన్నారు. 12 సంవత్సరాలు ఎమ్మెల్సీగా అవకాశం ఇచ్చినా ఇప్పటివరకు ఎందుకు సమస్యను పరిష్కరించలేదని ఆయన ప్రశ్నించారు. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థి కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సీపీఎస్‌ను ఎలక్షన్ లోగా రద్దు చేస్తే ఈ ఎన్నికల్లో తన అభ్యర్థిత్వాన్ని రద్దు చేసుకొని సీపీఎస్‌ను రద్దు చేసిన అభ్యర్థి గెలుపులో సహకారం అందిస్తానని పేర్కొన్నారు.

నిర్మల్ డిపోకు ఉద్యోగులకు అవార్డులు



నిర్మల్‌టౌన్ : జాతీయ రోడ్డు భద్రత మాతోత్సవాల సందర్భంగా మంగళవారం రాత్రి ఆర్టీసీ కరీంనగర్, ఆదిలాబాద్ రీజియన్‌కు సంబంధించిన ప్రగతి చక్ర అవార్డుల ప్రదానోత్సవం మంచిర్యాల డిపోలో నిర్వహించారు. ఆదిలాబాద్ రీజియన్‌లోని నిర్మల్ డిపోకు చెందిన అత్యంత ప్రతిభ కనబరచిన ఉద్యోగులను కరీంనగర్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కుస్రోషాఖాన్ శాలువాలతో సత్కరించి అవార్డులు ప్రదానం చేశారు. రీజియన్‌లోనే నిర్మల్ డిపో మొదటి స్థానం పొందినందుకు అసిస్టెంట్ మేనేజర్ ఐ.రాజశేఖర్‌కు, బెస్ట్ కంట్రోలర్‌గా అంజయ్య ప్రగతి చక్ర అవార్డుతో సత్కరించారు. 30 ఏండ్లలో ఎలాంటి ప్రమాదం జరగకుండా డ్రైవింగ్ చేసినందుకు ఏఎస్.నారాయణ, నర్సయ్య, జోగు రాజేశ్వర్, అసాదుల్లా, అలీం, హన్మంతు, అద్దె బస్సుల డ్రైవర్లు దశరథ్, రఫీలకు ప్రమాద రహిత అవార్డులు అందజేశారు. అత్యుత్తమ ఇన్‌సెంటివ్ సాధించిన కండక్టర్లు కె.మల్లేష్, రాజన్న,హెల్పర్ శ్యామ్‌కు ప్రగతి చక్ర అవార్డులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఆదిలాబాద్ రీజినల్ మేనేజర్ సొలోమాన్, డిప్యూటీ ఆర్ఎమ్(ఓ) ప్రణీత్, మంచిర్యాల డిపో మేనేజర్ జనార్ధన్, ఆదిలాబాద్ డిపో మేనేజర్ కల్పన, ఆసిఫాబాద్ డిపో మేనేజర్ విశ్వనాథ్, భైంసా డిపో మేనేజర్ జి.హరిప్రసాద్ పాల్గొన్నారు.

మద్దతిచ్చి వర్గీకరణ సాధించాలి

నవతెలంగాణ-జన్నారం

ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగకు మద్దతును ఇచ్చి వర్గీకరణను సాధిద్దామని బీసీ కవులు, కళాకారులు, మేధావుల ఐక్యవేదిక కన్వీనర్ దరువు అంజన్న అన్నారు. బుధవారం ప్రెస్‌క్లబ్‌లో విలేకరులతో మాట్లాడారు. ఎస్సీ ఏ,బీ,సీ,డీ వర్గీకరణకు అన్ని కమిషన్లు అనుకూలంగా చెప్పినప్పటికీ, సుప్రీంకోర్టు సైతం ఆగస్టు 1వ తారీఖున ఎస్సీ వర్గీకరణ జరగాలని చెప్పినప్పటికీ, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అధికారికంగా అమలు చేయడం లేదన్నారు. ఈ విషయంలో ప్రభుత్వాల తీరును నిరసిస్తూ ఫిబ్రవరి 7న హైదరాబాద్ మహానగరంలో మందకృష్ణ మాదిగ లక్ష డప్పులు, వేల గొంతుల మహా ప్రదర్శనకు పిలుపునిచ్చారన్నారు. దీనికి బీసీలు మద్దతివ్వాలని, మహసభలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. ఉద్యమకారుడు కవి మోహన్ బైరాగి మాట్లాడుతూ ఎస్సీ ఏ,బీ,సీ,డీ వర్గీకరణ ప్రజాస్వామ్యకమైన డిమాండ్ అని వెంటనే అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఇందులో క్రాంతి కళాబందం రాష్ట్ర అధ్యక్షుడు వెంకటాచారి, లింగంపల్లి రాజలింగం, టీఎంహెచ్‌డీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొండకూరి రాజు, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కొండకూరి ప్రభుదాస్, ఆకుల నరసయ్య, కొండకూరి ప్రశాంత్ పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ వెంటనే అమలు చేయాలనే డిమాండ్‌తో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ హైదరాబాద్‌లో ఫిబ్రవరి 7న నిర్వహించ తలపెట్టిన వెయ్యి గొంతులు లక్ష డప్పుల మహా ప్రదర్శన మహాసభను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కొండకూరి ప్రభుదాస్ అన్నారు. బుధవారం ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పార్టీలకు అతీతంగా మాదిగలు, మాదిగ ఉపకులాలు ప్రతి ఒక్కరూ తమ ఆత్మగౌరవాన్ని నగరం నడిబొడ్డున చాటలన్నారు. ప్రతి ఒక్కరు డప్పుతో కదలి రావాలని, విజయవంతం చేయాలని అన్నారు. ఇందులో ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి జంగం రవి, నాయకులు దూమల్ల ఎల్లయ్య, మంద రాజేష్, కొండుకురి ప్రశాంత్, కుడుకల రాజేందర్, కొత్తూరి రాజేందర్, ఉపారపు శేఖర్, దావుల సత్యనారాయణ పాల్గొన్నారు.

23న బహిరంగ సభను జయప్రదం చేయండి



నవతెలంగాణ-మంచిర్యాల

మంచిర్యాలలో ఫిబ్రవరి 23న నిర్వహిస్తున్న బహిరంగ సభను జయప్రదం చేయాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కలవేన శంకర్ అన్నారు. బుధవారం పార్టీ జిల్లా కార్యాలయంలో పార్టీ నాయకులు జోగుల మల్లయ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన జిల్లా కార్యవర్గ సమావేశంలో మాట్లాడారు. సీపీఐ 100 సంవత్సరాల శతాబ్ది ఉత్సవాలను పురస్కరించుకుని ఫిబ్రవరి 23న బహిరంగ సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. దేశంలో సామ్రాజ్యవాదులకు వ్యతిరేకంగా తిరగబడితేనే స్వాతంత్ర్యం సిద్ధించిందన్నారు. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తూ సెక్యులర్ భావజాలానికి తూట్లు పొడిచే విధానాలు మానుకోవాలని బీజేపీ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఎస్సీ వర్గీకరణపై సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పుకు సీపీఐ మద్దతు తెలుపుతుందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్, మేకల దాసు, రేగుంట చంద్రశేఖర్, చిప్ప నర్సయ్య, బొల్లం పూర్ణిమ, భీమనదుని సుదర్శన్, దాగం మల్లేష్, మిట్టపల్లి శ్రీనివాస్, కళీందర్, అలీఖాన్ పాల్గొన్నారు.

అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

జన్నారం : కులం పేరుతో దూషించిన వ్యక్తిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షుడు సిటిమల భరత్ కుమార్ అన్నారు. బుధవారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో విలేకరులతో మాట్లాడారు. లక్షెట్టిపేట మండలం అన్మంత్‌పల్లి గ్రామానికి చెందిన అవునూరి రాజయ్యకు చెందిన భూమిని చందారం గ్రామానికి చెందిన మిల్కూరి మల్లేష్ కబ్జా చేయడమే కాకుండా, కులం పేరుతో దూషించాడని అన్నారు. సదరు వ్యక్తిపై చట్టం ప్రకారం ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి, అరెస్ట్ చేసి శిక్షించి బాధితుడికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఇందులో సంఘం జిల్లా నాయకులు తాళ్లపల్లి రాజేశ్వర్, మామిడిపల్లి ఇందయ్య, దూమల్ల రమేష్, జునుగురి మల్లయ్య, ఎర్రగడ్డ దత్తు పాల్గొన్నారు.

తిరుమల ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదానం

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్



తిరుమల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వ్యవస్థాపకులు బండ అనిల్ కుమార్ ఆధ్వర్యంలో రైల్వేస్టేషన్, బస్టాండ్‌లో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సామాజిక సేవ కార్యక్రమాల్లో స్వచ్ఛంధ సంస్థలు ముందుకు రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ వ్యవస్థాపకులు బండ అనిల్ కుమార్, ట్రస్ట్ కమిటీ సభ్యులు సామల రవి మని, రాజు యాదవ్, బండ సునీల్ కుమార్, కుర్ర రవీందర్, అయతీ సుమంత్, కుర్ర నరేష్, బండ మల్లికార్జున్, కూరపాటి శివమని, కనమే విష్ణు, అరిగేల రాకేష్, బండారి నరేష్, కౌశిక్ రెడ్డి, నక్క రవి పాల్గొన్నారు.

పాఠశాల తనిఖీ చేసిన డీఈఓ

నవతెలంగాణ-నిర్మల్ రూరల్



మండలం చిట్యాల్ ఉన్నత పాఠశాలను జిల్లా విద్యాశాఖాధికారి పి.రామారావు తనిఖీ చేశారు. ఉపాధ్యాయులు, విద్యార్థుల హాజరు పట్టికలు పరిశీలించారు. అనంతరం ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. క్లాస్ రూంలను పరిశీలించి విద్యార్థులు ప్రణాళిక బద్దంగా చదవాలని సూచించారు. ఉపాధ్యాయులు వెనకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ద వహించాలని ఆదేశించారు. విద్యార్థులు కష్టపడి చదువుతు మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యుడిగా పూసం సచిన్

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్



సీపీఐ(ఎం) రాష్ట్ర అత్యున్నత కమిటీలో జిల్లా ఆదివాసీ నాయకుడికి చోటు దక్కింది. సంగారెడ్డి జిల్లా కేంద్రంలో ఈనెల 25 నుండి 28 వరకు రాష్ట్ర మహాసభలు జరిగాయి. ఈ రాష్ట్ర మహాసభల్లో రాష్ట్ర కమిటీని 60 మందితో ఎన్నుకున్నారు. ఇందులో జిల్లాకు చెందిన ఆదివాసీ నాయకుడు పూసం సచిన్‌కు చోటు దక్కింది. రాష్ట్ర కమిటీలో పూసం సచిన్‌కు అవకాశం దక్కడం పట్ల సీపీఐ(ఎం) ఆదిలాబాద్ ఏరియా కమిటీ కార్యదర్శి లంక రాఘవులు, సభ్యులు నెళ్ల స్వామి, ఆశన్న హర్షం వ్యక్తం చేస్తూ ఒక ప్రకటనలో అభినందనలు తెలిపారు.

బాధిత కుటుంబానికి పరామర్శ



నవతెలంగాణ-నిర్మల్ రూరల్

మామడ మండలం మొండిగుట్ట గ్రామానికి చెందిన కారోబార్ ఫిత్య ఇటీవల అనారోగ్యం కారణంగా మరణించారు. విషయం తెలుసుకున్న నిర్మల్ డీసీసీ అధ్యక్షులు కుచాడీ శ్రీహరి రావు మొండిగుట్ట గ్రామంలోని వారి నివాసంలో మృతిని కుమారుడు జాదవ్ సురేందర్, కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

రిమ్స్ అవుట్‌సోరింగ్ యూనియన్ క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

రిమ్స్ జనరల్ హాస్పిటల్ అవుట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఎమ్మెల్యే పాయల శంకర్ ఆవిష్కరించారు. బుధవారం ఎమ్మెల్యేను యూనియన్ సభ్యులు ఆయన నివాసంలో కలిసి పుష్పగుచ్చం అందించి శాలువతో సత్కరించారు. కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు బండ శ్రీను, ప్రధాన కార్యదర్శి తిరుపతి, అసోసియేట్ ప్రెసిడెంట్ రవి, ఉపాధ్యక్షురాలు జ్యోతి, వర్కింగ్ ప్రెసిడెంట్ సంతోష్, జ్ఞానేందర్, సారయ్య కోశాధికారి తోటరాజు, ఫెరోజ్, సోషల్ మీడియా కన్వీనర్ శైలేందర్ గౌడ్, రవికిరణ్ యాదవ్ పాల్గొన్నారు.

బాసర ఆలయ ఏర్పాట్ల పర్యవేక్షణ



నవతెలంగాణ-ముథోల్

బాసర ప్రసిద్ధ పుణ్యక్షేత్రంలో వసంత పంచమి ఉత్సవాలు జరగనున్న నేపథ్యంలో ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ ప్రత్యేక దృష్టి సారించారు. బుధవారం బాసర ఆలయానికెళ్లి వసంత పంచమి ఏర్పాట్లను ఎమ్మెల్యే పరిశీలించారు. వసంత పంచమి సందర్భంగా అమ్మవారి జన్మదినానికి పెద్ద సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉందన్నారు. రెవెన్యూ, పోలీస్, పంచాయతీ సిబ్బంది సమన్వయంతో అన్ని ఏర్పాట్లు చేపట్టాలని అధికారులకు సూచించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని ఆలయ అధికారులు, సిబ్బందికి ఆదేశించారు. ఎమ్మెల్యే వెంట నాయకులు రాజేష్ బాబు, సాంఫ్లీ రమేష్, పోగుల రాజేశ్వర్, సతీష్ రావ్, ప్రతాప్ రావు, పట్టేపురం సతీష్‌రెడ్డి, అన్నెల రాజేశ్వర్, సాయినాథ్, నారాయణరెడ్డి పాల్గొన్నారు.

సంఘ భవనం ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యేకు ఆహ్వానం

నవతెలంగాణ-ఖానాపూర్



గంగపుత్ర నూతన సంఘ భవనం ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యే బొజ్జు పటేల్‌కు ఆ సంఘం నాయకులు ఆహ్వానించారు. ఫిబ్రవరి 3న వసంత పంచమి రోజు సంఘ భవనం ప్రారంభోత్సవం ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో గంగపుత్ర సంఘం అధ్యక్షులు పరిమి సురేష్, డైరెక్టర్లు భీమేష్, గడ్డమీది రవి, సంఘం సభ్యులు మంగలిపెల్లి భీమేష్, మైలారపు భీంరావు, పెద్ద బోయుడు పరిమి చంద్రవిలాస్ పాల్గొన్నారు.

కోర్టు తీర్పుపై హర్షం

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

రైతు ఆత్మహత్య చేసుకున్న కుటుంబాలకు నష్టపరిహారం ఇవ్వాలని హైకోర్టు ఇచ్చిన తీర్పుపై హర్షం వ్యక్తం చేస్తున్నట్లు స్వరాజ్య వేదిక జిల్లా అధ్యక్షులు సంగెపు బొర్రన్న బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో జిల్లాలో 2014 జూన్ 2 నుండి జరిగిన రైతు ఆత్మహత్య చేసుకున్న కుటుంబాలకు 194 జీఓ ప్రకారంగా రూ.6 లక్షల నష్టపరిహారం ఇస్తామని చెప్పిన ప్రభుత్వం, 2014 నుండి 2021 వరకు దాదాపుగా రాష్ట్రంలోనే 7వేల మంది , ఆదిలాబాద్ జిల్లాలో 302 మంది రైతు ఆత్మహత్య చేసుకున్నారన్నారు. 194 జీఓ ప్రకారంగా ఈ కుటుంబాలకు మాత్రమే నష్టపరిహారం అందించిందని పేర్కొన్నారు. నష్టపరిహారం ఇవ్వాలని కోరుతూ రైతు స్వరాజ్య వేదిక తరఫున 2021లో హైకోర్టులో ఫిల్ వేయడం జరిగిందని తెలిపారు. 2023లో రైతు ఆత్మహత్య చేసుకున్న అర్హులైన కుటుంబాలకు నాలుగు నెలలలోపు రూ.6 లక్షల నష్టపరిహారం ఇవ్వాలని హైకోర్టు తీర్పు ఇచ్చిందన్నారు. ఈ తీర్పులో భాగంగానే రాష్ట్రంలో 141 రైతు ఆత్మహత్య చేసుకున్న కుటుంబాలకు జీఓ నంబర్ 15 ప్రకారంగా రూ.9,98,50,008ను రాష్ట్ర ప్రభుత్వంవిడుదల చేసిందని పేర్కొన్నారు.

టోల్ ప్లాజా కార్మికులకు కనీస వేతనాలివ్వాలి

నవతెలంగాణ-నిర్మల్ టౌన్



టోల్ ప్లాజా కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వాలని, వారిని కొనసాగిస్తూ 25శాతం జీతం పెంచాలని సీఐటీయూ ఉమ్మడి జిల్లా మాజీ కార్యదర్శి దర్శనాల మల్లేష్ డిమాండ్ చేశారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అల్ టోల్ ప్లాజా కార్మికుల సమావేశం టీఎన్జీఓ భవనంలో జరిగింది. ముఖ్యఅతిథిగా మల్లేష్‌తో పాటు ఆదిలాబాద్, నిర్మల్ జిల్లాల కార్యదర్శులు బొమ్మెనసురేష్, అన్నమొల్ల కిరణ్ హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిప్పర్‌వాడ, నేరడిగొండ, గంజాల్ టోల్ ప్లాజా కార్మికులు 15 సంవత్సరాల నుంచి సేవలు అందిస్తున్నారన్నారు. కార్మికులకు పాత కంపెనీ ఒప్పంద ప్రకారం రూ.24000 నుంచి 29 వేల జీతం ఇస్తున్నారని తెలిపారు. ఫిబ్రవరి 1 నుంచి కొత్త ఫేర్వెల్ టోల్ అండ్ సెక్యూరిటీ సర్వీస్ ప్రయివేట్ లిమిటెడ్ కంపెనీ మేనేజ్‌మేంట్ నిర్వహించబోతుందన్నారు. కానీ గతంలో ఉన్న జీతం కన్నా ఇప్పుడు వస్తున్న నూతన కంపెనీ ఒక కార్మికునికి రూ.6000 నుంచి 8 వేలు తగ్గించి వేతనం ఇస్తామని ఈ ఒప్పందానికి మీరు పని చేయగలరని, గంజాల్ టోల్ ప్లాజాలో నూతనంగా వస్తున్న కంపెనీ మేనేజర్ ఒప్పందం కుదిరించడం కోసం సమావేశం నిర్వహించారని అన్నారు. కార్మికులు తక్కువ వేతనం జీతానికి ఒప్పుకోక పోవడంతో కంపెనీ వాళ్ళతో నిలదీయడం జరిగిందని తెలిపారు. కార్మికులకు గతంలో ఇచ్చే వేతనం కన్న 25శాతం జీతం పెంచి ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షులు ఆశన్న, జిల్లా ఉపాధ్యక్షులు స్వామి, గంజాల్ యూనియన్ అధ్యక్షులు ఎం.రమేష్, నాయకులు గంగాధర్, రాజేశ్వర్, శ్రావణ్, రాజకుమార్, నేరడిగొండ అధ్యక్షులు లక్షణ్, పిప్పర్‌వాడ సంతోష్ పాల్గొన్నారు.

నిర్మల్ రూరల్ : సోన్ మండలం గంజాల్ టోల్ ప్లాజా సిబ్బంది చేస్తున్న సమ్మె కొనసాగుతుంది. బుధవారం బీజేపీ జిల్లా అధ్యక్షులు అంజు కుమార్ రెడ్డి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ఎంపీ నగేష్‌తో మాట్లాడి కార్మికుల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరడం జరిగిందన్నారు. ఇందులో పార్లమెంట్ కన్వీనర్ అయ్యన్నగారి భూమయ్య, రావుల రాంనాథ్, రావుల రాము, టోల్ ప్లాజా కార్మికులున్నారు.

పద్మశ్రీ అవార్డు విషయంలో బీజేపీ ద్వంద వైఖరి



- మాజీ మంత్రి జోగు రామన్న

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

తెలంగాణ వాసి ప్రజాయుద్ధనౌక గద్దర్‌కు పద్మశ్రీ అవార్డుపై కేంద్రం మంత్రి బండి సంజయ్ చేసిన వాఖ్యలను ఉపసంహరించుకోవాలని, పద్మశ్రీ అవార్డు ఎంపిక విషయంలో బీజేపీ నాయకుల ద్వంద వైఖరిని తీవ్రంగా ఖండిస్తున్నామని మాజీమంత్రి జోగురామన్న అన్నారు. బుధవారం పట్టణంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజా యుద్ధ నౌకగా కీర్తి గడించిన గద్దర్‌కు పద్మశ్రీ అవార్డు ఇచ్చే ప్రసక్తే లేదని కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ అంటే.. బీజేఎల్పీ ఉపనేత పాయల్ శంకర్ మరో రకంగా మాట్లాడుతున్నారన్నారు. దేశవ్యాప్త గుర్తింపు సాధించిన గద్దర్‌కు పద్మశ్రీ అవార్డు ఇవ్వబోనడమనడం, బీజేపీలో నాయకుల మధ్య సఖ్యత లేదని, వారి మధ్య ఉన్న విభేదాలను బయట పడుతున్నాయన్నారు. బీజేపీలో పొంతన లేకుండా మాట్లాడుతున్న ఆడియోలు, వీడియోలను మీడియా ముందు ప్రవేశపెట్టారు. పద్మశ్రీ అవార్డు అనేది బీజేపీ నుంచి ఇస్తున్న అవార్డు కాదని.. ఇది జాతీయ అవార్డు అని పేర్కొన్నారు. జననాట్యమండలి ద్వారా ప్రజలను చైతన్యపరచిన ఘనత గద్దర్‌కు దక్కుతుందన్నారు. చాలా సభల్లో ఆయనను బీజేపీ నాయకులే అభినందించారని గుర్తు చేశారు. ఇకనైనా ద్వంద్వ వైఖరి మాని సమాజాన్ని ప్రభావితం చేస్తున్న వ్యక్తులకు పురస్కారాల కేటాయింపులో ప్రాధాన్యం ఇవ్వాలని, గద్దర్ వంటి వారిపై అనుచిత వ్యాఖ్యలు మానుకోవాలని హితవు పలికారు. సమావేశంలో విజ్జగిరి నారాయణ, మెట్టు ప్రహ్లాద్, బట్టు సతీష్, కడదరపు దేవదాస్, అడప తిరుపతి, ఆసిఫ్, అశోక్, మహేష్ పాల్గొన్నారు.

నిర్మల్ టౌన్ : తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం అలుపెరుగని పోరాటం చేసిన ప్రజాయుద్ధనౌక గద్దర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర మంత్రి బండి సంజయ్ మాట్లాడుతున్న విధానం సమంజసం కాదని బీఎస్పీ జిల్లా ఇన్‌చార్జి అడ్వకేట్ జగన్ మోహన్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. భారతదేశ తొలి ప్రథమ పౌరురాలు రాష్ట్రపతి పదవిని సైతం కించపరిచే విధంగా ఉన్నాయన్నారు. ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం ప్రతి ఒక్కరిని చైతన్యపరిచి చరిత్ర గద్దర్‌దని కొనియాడారు. పద్మశ్రీ, పద్మ విభూషణ్ అవార్డులను పారదర్శకంగా చేపట్టాలని, కాని వివాదాలకు దారి తీసే విదంగా కేంద్రమంత్రి వైఖరి ఉన్నదని విమర్శించారు.

బడుగు బలహీన వర్గాల సంక్షేమమే లక్ష్యం

- కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి కంది

నవతెలంగాణ-ఆదిలాబాద్‌రూరల్



పేద బడుగు బలహీన వర్గాల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతుందని కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి కంది శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఆదిలాబాద్, మావల మండలాల్లోని పిప్పల్‌ధరి, వాఘాపూర్ గ్రామాల్లో ప్రజాపాలన విజయోత్సవ సంబరాలను ఘనంగా నిర్వహించారు. గ్రామానికి వచ్చిన ఆయనకు గ్రామస్తులు, పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. ఎడ్ల బడిపై వచ్చిన నాలుగు సంక్షేమ పథకాలను వివరించారు. అనంతరం సీఎం, మంత్రుల చిత్రలతో కూడిన ఫ్లెక్సీలకు పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం ఆయన వాఘాపూర్‌లో కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి భూమి పూజ చేశారు. గ్రామస్తులతో ఏర్పాటు చేసిన సమావేశంలో కంది శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణాలో ప్రజా పాలన నడుస్తుందన్నారు. చెప్పినట్టుగానే ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు మంజూరు చేసి ప్రభుత్వం మాట నిలబెట్టుకుందన్నారు. గత పదేండ్ల కాలంలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేయలేని పనులను కాంగ్రెస్ ప్రభుత్వం చేసి చూపించిందన్నారు. దీన్ని ఓర్వలేకనే ప్రభుత్వంపై తమ అక్కసు వెళ్ళగక్కుతున్నారన్నారు. ఇక ఆదిలాబాద్ నియోజకవర్గంలో ప్రజలు అనవసరంగా బీజేపీకి ఓటు వేసి పాయల్ శంకర్‌ను గెలిపించామని బాధ పడుతున్నారన్నారు. ఎమ్మెల్యే భూముల కబ్జాపై ప్రెస్ మీట్ పెట్టి బహిరంగ చర్చకు సవాల్ విసిరినా అక్కడి నుండి స్పందన లేదన్నారు. తన సవాల్ స్వీకరించే దమ్ము తనకు లేదన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించి పార్టీ జెండా ఎగరేయాలన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు గిమ్మ సంతోష్ రావు, డీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ భూపెల్లి శ్రీధర్, మావల ఎంపీపీ దర్శనాల సంగీత ఏవన్, గ్రామస్తులు అల్లూరి చంద్రశేఖర్ రెడ్డి, చిలుకూరి ప్రతాప్ రెడ్డి, మార్సకోల హనుమంత్, కుడ్మేత గంగారామ్, కుదురుపాక సురేష్, ఎంఏ షకీల్, దాసరి ఆశన్న,బూర్ల శంకరయ్య పాల్గొన్నారు.

విద్యార్థులు కష్టపడేతత్వాన్ని అలవర్చుకోవాలి



నవతెలంగాణ-ఉట్నూర్

విద్యతోనే సమాజంలో గుర్తింపు లభిస్తుందని, విద్యార్థులు క్రమశిక్షణతో పాటు కష్టపడే తత్వాన్ని అలవర్చుకొని అనుకున్న లక్ష్యాన్ని సాధించాలని ఎంపీ నగేష్, ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. బుధవారం మండలంలోని ఆశ్రమ బాలురు పాఠశాల ఉట్నూర్, ఎంద, గురుకుల పాఠశాల లాల్ టెకిడిలో భవనాలకు భూమి పూజ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం గిరిజన విద్యార్థులకు హాస్టల్ వసతి కల్పించేందుకు నూతన భవనాలను కేటాయించారన్నారు. విద్యార్థులు కష్టపడి మంచి మార్కులు సాధించి పాఠశాల, ఉపాధ్యాయ, తల్లిదండ్రుల పేర్లు తీసుకురావాలని కోరారు. అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల కాస్మోటిక్, మెనూ చార్జీలను కూడా పెంచిందన్నారు. కార్యక్రమంలో ఈఈ తానాజీ, బాతః శివసాయి, బీజేపీ, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

భక్తులకు కుంభమేళా జలం పంపిణీ

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

హిందువులకు పవిత్రమైన మౌని అమావాస్య రోజు బుధవారం గోపాలకృష్ణ మఠంలో సనాతన హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో భక్తులకు మహా కుంభమేళ పవిత్ర జలాన్ని భక్తులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమనికి డిఎస్పీ జీవన్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని తన చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ సనాతన హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో భక్తులకు మహా కుంభమేళ పవిత్ర జలాన్ని భక్తులకు ఉచితముగా పంపిణీ చేయడం గొప్ప విషమన్నారు. కార్యక్రమంలో వన్ టౌన్ సీఐ సునీల్ కుమార్, సమితి అధ్యక్షులు ప్రమోద్ కుమార్, కార్యదర్శి మాధవ్, కోశాధికారి సూర్యకాంత్, గౌరవ అధ్యక్షులు వామన్, సభ్యులు కందుల రవీందర్, కిషన్ రావు, వేద పండితులు పాల్గొన్నారు.



కాలనీల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ఆదిలాబాద్ మున్సిపాలిటీలో వీలినమైన కాలనీల మౌలిక వసతుల కల్పనకు తనవంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే పాయల్ శంకర్ పేర్కొన్నారు. పట్టణంలోని సర్వే నంబర్ 170 కాలనీ, టీచర్స్ కాలనీలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను బుధవారం పరిశీలించి మున్సిపల్ అధికారులకు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అభివృద్ధి పనులు ఆయా కాలనీలో కొనసాగుతున్నాయని తెలిపారు. ఇదివరకు కాలనీలో మౌలిక వసతులు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని పలుమార్లు కాలనీవాసులు తమ దృష్టికి తీసుకోవచ్చారన్నారు. రూ.కోటి 60 లక్షలు ఆదిలాబాద్ మున్సిపాలిటీ నిధులతో ప్రత్యేకంగా వీలిన కాలనీల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు స్వామి రెడ్డి, ఆడేల్లు, కృష్ణ యాదవ్, దారట్ల జీవన్, అశోక్ రెడ్డి విజయ్ పాల్గొన్నారు.

విద్యార్థులు చదువులో ముందుండాలి



నవతెలంగాణ-ముథోల్

విద్యార్థులు చదువులో ముందుండాలని ప్రముఖ మానసిక నిపుణులు శ్రీనివాస్ అన్నారు. మండల కేంద్రంలోని రభీంద్ర ఉన్నత పాఠశాలలో బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థుల ఎంపిక.. ఏ విధంగా చేరుకోవాలో అనే విషయలపై దిశ నిర్దేశం చేశారు. నిరంతరం విద్యార్థులు నేర్చుకోవడం కర్తవ్యంగా భావించాలన్నారు. తల్లిదండ్రులను ఎల్లప్పుడు గౌరవించాలన్నారు. చదువులో ఏకాగ్రత తప్పనిసారని, ఆత్మస్థైర్యంతో ముందుకెళ్లాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఆసంవార్ సాయినాథ్, కరస్పాండెంట్ రాజేందర్, పాఠశాల చైర్మన్ బీరాంప్ దేశాయ్, డైరెక్టర్ పోతన్న యాదవ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఫిబ్రవరి 9న మాలీ సంఘ ఎన్నికలు



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ఫిబ్రవరి 9న మాలీ మహా సంఘ ఎన్నికలను విజయవంతం చేయాలని అఖిల భారతీయ మాలీ మహా సంఘం రాష్ట్ర అధ్యక్షులు సుకుమార్ పేట్కులే కోరారు. బుధవారం పట్టణంలోని పూలే విశ్రాంతి భవనంలో సంఘ సభ్యులతో కలిసి మాట్లాడుతూ పూలే ఆశయ సాధన, మాలీల హక్కులు, సామాజిక న్యాయం కోసం దేశవ్యాప్తంగా కృషి చేస్తున్న అఖిల భారతీయ మాలీ మహా సంఘం రాష్ట్ర శాఖ, ఉమ్మడి జిల్లాలోని జిల్లా కమిటీలను, మహిళా సంఘం, యువజన సంఘ కమిటీలను మాలీ మహా సంఘం జాతీయ అధ్యక్షులు విలాసరావు పాటిల్ సమక్షంలో ఫిబ్రవరి 9న ఎన్నుకొనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా ఉన్న మాలీ క్రియాశీల కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఆదిలాబ్ద్ జిల్లా కేంద్రంలోని విద్యానగర్‌లో గల యాదవ సంఘం భవనంలో జరిగే ఎన్నికల్లో పాల్గొనాలన్నారు. కార్యక్రమంలో మాలీ మహా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాంబన్న శెండే, కోశాధికారి సతీష్ గురునూలే, ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ అంబేకర్, యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షులు అడ్వకేట్ ఉమేష్‌రావు ధోలే, జిల్లా కార్యవర్గ సభ్యులు సుభాష్ శెండే, శీను ఆచారి, అనిల్ కోట్రంగే, డాక్టర్ రమేష్, భాస్కర్ ప్రధాన్ పాల్గొన్నారు.

పీడీఎస్‌యూ రాష్ట్ర కమిటీలో ఇద్దరు జిల్లా వాసులు

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ఖమ్మం జిల్లా కేంద్రంలో జరిగిన పీడీఎస్‌యూ వీలిన సభలో ఆదిలాబాద్ నుండి జిల్లా ప్రధాన కార్యదర్శి మడావి గణేష్, జిల్లా ఉపాధ్యక్షురాలు దీపలక్ష్మిలను రాష్ట్ర కమిటీ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా గణేష్, దీపాలక్ష్మి మాట్లాడుతూ తమను రాష్ట్ర కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నందుకు రాష్ట్ర కార్యవర్గానికి ధన్యవాదాలు తెలియజేస్తూ, విద్యా రంగ సమస్యల పైన నిరంతరం పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. గత ప్రభుత్వం మాదిరిగానే కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగం పట్ల నిర్లక్ష్యపు వైఖరి ప్రదర్శిస్తుందని, స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయకుండా విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడుతుందని మండిపడ్డారు. రానున్న రోజుల్లో విద్యారంగ సమస్యల పరిష్కారానికై అలుపెరుగని పోరాటం చేస్తామని పేర్కొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన పీహెచ్‌సీ సిబ్బంది

నవతెలంగాణ-నేరడిగొండ



ఎమ్మెల్యే అనిల్ జాదవ్‌నీ పీహెచ్‌సీ సిబ్బంది బుధవారం మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా డా.సద్దాం, హెచ్ఓ రవీందర్ హాస్పిటల్‌లో ఉన్న పలు అభివృద్ధి పనుల గురించి ఎమ్మెల్యేకి వివరించారు. అభివృద్ధి పనులున్న చేయిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. అనంతరం గణతంత్ర దినోత్సవం రోజు బెస్ట్ అవార్డు తీసుకున్న హెచ్ఈఓ రవీందర్‌ని శాలువతో ఎమ్మెల్యే సన్మానించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రాథోడ్ సజన్, సూపర్‌వైజర్ సంతోష్, శ్రీనివాస్, ఉత్తమ్ సింగ్, నరేందర్ రెడ్డి, హెల్త్ అసిస్టెంట్ సాయన్న, మెడికల్ స్టాఫ్ పాల్గొన్నారు.

నర్సరీల్లో పూర్తిస్థాయిలో జర్మినేషన్ ఉండాలి

నవతెలంగాణ-వాంకిడి



గ్రామ పంచాయతీల్లో నిర్వహిస్తున్న నర్సరీల్లో అన్ని బ్యాగుల్లో జర్మినేషన్ ఉండేలా చర్యలు తీసుకోవాలని ఎంపీడీఓ వి.ప్రవీణ్‌కుమార్ అన్నారు. బుధవారం బంబారా, సోనాపూర్, గోయగావ్ గ్రామ పంచాయతీల్లో నర్సరీ పనులను ఏపీఓ శ్రావణ్‌కుమార్‌తో కలిసి పరిశీలించారు. నర్సరీ నిర్వహణ సరిగా ఉండాలని, ప్రతిరోజు ఉదయం, సాయంత్రం నీల్లు పోయాలని, ప్రైమరీ బెడ్లలో కూడా విత్తనాలు మొక్కలు పెంచాలని, కలుపు లేకుండా చూడాలన్నారు. గ్రామ పంచాయతీ డిమాండ్‌కు అనుగుణంగా మొక్కలు పెంచాలని ఆయా గ్రామ పంచాయతీల కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లకు ఆదేశించారు. కార్యక్రమంలో కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, సిబ్బంది పాల్గొన్నారు.

వేతనాలు అందక..నల్ల బ్యాడ్జీలతో నిరసన

నవతెలంగాణ-కెరమెరి



వేతనాలు రాకపోవడంతో ఈజీఎస్ సిబ్బంది బుధవారం ఎంపీడీఓ కార్యాలయం ఎదుట నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఈజీఎస్ ఏపీఓ మల్లయ్య మాట్లాడుతూ మూడు నెలలుగా వేతనాలు రాక ఆర్థిక ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. నెలల తరబడి వేతనాలు చెల్లించకపోవడం కారణంగా కుటుంబ పోషణ భారంగా మారుతుందన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి పెండింగ్ వేతనాలను విడుదల చేయాలని కోరారు. కార్యక్రమంలో టీఏ మహేందర్, హీరలాల్, నాగోరావ్, ధరం సింగ్, అరవింద్ పాల్గొన్నారు.

నిరుద్యోగ సమస్యను పరిష్కరించడంలో బీజేపీ విఫలం



నవతెలంగాణ-సిర్పూర్(టి)

నిరుద్యోగ సమస్యలను పరిష్కరించడంలో కేంద్రంలోని బీజేపీ విఫలం చెందిందని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు వెలిశాల కృష్ణమాచారి, డీవైఎఫ్ఐ అధ్యక్ష, కార్యదర్శులు టీకానంద్, గుడిసెల కార్తీక్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో డీవైఎఫ్ఐ 2025 క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డీవైఎఫ్ఐ నిరుద్యోగ సమస్యలపై నిరంతరం విద్య వైద్యం ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని అహర్నిశలు పోరాడుతుందన్నారు. బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో పూర్తిగా విఫలమైందన్నారు. జిల్లాలో పరిశ్రమలు ఏర్పాటు చేసి నిరుద్యోగ యువతకు ఉపాధిని కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో డీవైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి ఆత్మకూరు సతీష్ పాల్గొన్నారు.

బురదజల్లే ప్రయత్నం



నవతెలంగాణ-ఆసిఫాబాద్

జిల్లా కేంద్రంలో మూడు రోజుల పాటు జరగనున్న మండల స్థాయి క్రీడా పోటీలకు సంబంధించి నవతెలంగాణ పత్రికలో బ్రాహ్మణ యూత్ ఆధ్వర్యంలో వచ్చిన 'ఎంపీపీ క్రీడా పోటీలపై ముదురుతున్న వివాదం' కథనాన్ని విద్యార్థులు ఖండించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల్లో క్రీడా స్ఫూర్తిని పెంపొందించే ఉద్దేశంతో మాజీ ఎంపీపీ సొంత ఖర్చులతో నిర్వహిస్తున్న క్రీడ పోటీలపై కొందరు కావాలని బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారన్నారు. గణతంత్ర దినోత్సవ వేడుకలకు మైదానం లేకపోవడంతో చాలా పాఠశాలల్లో క్రీడలు నిర్వహించలేదని, తాము నిరాశ చెందుతున్న సమయంలో మండల స్థాయి క్రీడా పోటీలు నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. బాలుర పాఠశాల మైదానం కూడా క్రీడలకు అణువుగా మారడం రానున్న రోజుల్లో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. వీటన్నింటిని పక్కనపెట్టి ఆరోపించడం సరైనది కాదన్నారు. అధికారంలో లేకున్నా సాంప్రదాయాన్ని అనుసరిస్తూ సొంత ఖర్చులతో క్రీడా పోటీలు నిర్వహిస్తున్న మాజీ ఎంపీపీ మల్లికార్జున్, క్రీడ పోటీలు నిర్వహించడానికి అనుమతి ఇచ్చిన జిల్లా అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.

ఆస్పత్రి సిబ్బంది పెండింగ్ వేతనాలు చెల్లించాలి



నవతెలంగాణ-ఆసిఫాబాద్

తెలంగాణ వైద్య విధాన పరిషత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆస్పత్రిలో సానిటేషన్, పేషెంట్ కేర్, సెక్యూరిటీ సిబ్బందికి పెండింగ్‌లో ఉన్న వేతనాలు వెంటనే చెల్లించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బోగే ఉపేందర్ డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని ఎస్టీ భవన్‌లో సంఘం జిల్లా అధ్యక్షుడు దివాకర్ అధ్యక్షతన నిర్వహించిన జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైద్య విధాన పరిషత్ దవాఖానాల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు జీతాలు రాక 5 నెలల నుంచి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, పెండింగ్‌లో ఉన్న వేతనాలను వెంటనే చెల్లించాలని కోరారు. సిబ్బంది వేతనాలను ఏజెన్సీలకు అప్పగించడంతో ఆ ఏజెన్సీలకు బిల్లులు మంజూరు కాక వారు చెల్లించడం లేదన్నారు. దీంతో రాష్ట్రవ్యాప్తంగా 3 కుటుంబాలు ఇబ్బందులు పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా జిల్లాలో ఉన్న ఆసిఫాబాద్, వాంకిడి, తిర్యాణి, కాగజ్‌నగర్, సిర్పూర్ (టి), బెజ్జూర్ ఆస్పత్రిలో పనిచేస్తున్న సిబ్బందికి వేతనాలు చెల్లించకుంటే రానున్న రోజుల్లో ఆందోళన చేయాల్సి ఉంటుందని హెచ్చరించారు. కార్యక్రమంలో సంఘం జిల్లా కమిటీ సభ్యులు శంకర్, సాగర్ గౌడ్, రాజేష్, కమల, లక్ష్మీ పాల్గొన్నారు.

ఉచిత కుట్టు మిషన్లకు దరఖాస్తు

నవతెలంగాణ-ఆసిఫాబాద్

తెలంగాణ క్రిస్టియన్ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ హైదరాబాద్ ద్వారా ఇందిరా మహిళా శక్తి పథకం క్రింద ఉచిత కొట్టు మిషన్లకు క్రిస్టియన్ మైనారిటీ అభ్యర్థులు ఈ నెల 31లోగా దరఖాస్తు చేసుకోవాలని జిల్లా అల్ప సంఖ్యాక వర్గాల సంక్షేమ శాఖ అధికారి ఆర్.రమాదేవి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. దరఖాస్తుతో పాటు సంబంధిత పత్రాలను జతపరిచి 31లోగా జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ కార్యాలయంలో సమర్పించాలన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

రేపు విద్యాసంస్థలకు సెలవు

నవతెలంగాణ-ఆసిఫాబాద్

అదిలాబాద్ జిల్లాలో నిర్వహిస్తున్న నాగోబా జాతర ప్రజా దర్బార్‌ను పురస్కరించుకుని ఆసిఫాబాద్ జిల్లాలోని విద్యాసంస్థలకు 31న సాధారణ సెలవు దినముగా ప్రకటిస్తూ కలెక్టర్ వెంకటేష్ ధోత్రే ఉత్తర్వులు జారీ చేశారు. దీనికి బదులు మార్చి నెలలో రెండవ శనివారం విద్యాసంస్థలు పని చేయాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయరూ..!

- త్రీఫేజ్ కనెక్షన్ ఉన్నా ఫలితం శూన్యం
- పనికి రాకుండా పోతున్న మోటార్లు



నవతెలంగాణ-కెరమెరి

మండల కేంద్రానికి సుమారు 5కిమీ దూరంలో ఉన్న మెట్టపిప్రిలో సుమారు 62 నివాసలుండగా 2011 జనాభా లెక్కల ప్రకారం 371 మంది జనాభా నివసిస్తున్నారు. ఈ గ్రామానికి గత కొన్ని సంవత్సరాలుగా ఝరి నుండి సింగిల్ ఫేస్ ద్వారా విద్యుత్ సరఫరా అవుతొంది. సింగిల్ ఫేస్ విద్యుత్ సరఫరా వల్ల కేవలం గృహ అవసరాల కోసం మాత్రం వినియోగానికి ఉపయోగపడుతుంది. చేన్లలోని పంటలకు ఏ మాత్రం ఉపయోగం ఉండడం లేదు. దీంతో అప్పటి సంబంధిత అధికారులు ఝరి నుండి విద్యుత్ సరఫరా దూరంగా ఉండడంతో ప్రధాన రహదారి నుండి మెట్ట పిప్రి గ్రామానికి వెళ్లే దారి గుండా త్రీఫేజ్ విద్యుత్ లైన్ మెట్ట పిప్రి వరకు వేశారు. త్రి ఫేజ్ లైన్ కోసం గ్రామస్తులు రెండేళ్ల క్రితమే రూ.5వేల డిడి కట్టినట్లు తెలిపారు. గ్రామంలోని నలుగురు రైతులు చేన్లలో బోర్లు వేసుకోగా ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటుకు మళ్లీ రూ.6వేల చొప్పున డిడి చెల్లించాలని అప్పటి ఏఈ చెప్పడంతో నలుగురు రైతులు డిడి కట్టారు. కానీ అధికారులు మాత్రం ట్రాన్స్‌ఫార్మార్ నేటికీ ఏర్పాటు చేయలేదని రైతులు వాపోతున్నారు. ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటు కోసం అధికారులను సంప్రదించగా త్రి ఫేస్ విద్యుత్ లైన్, పోల్స్ కోసం డబ్బులు అధిక మొత్తంలో ఖర్చయినట్లు విద్యుత్ అధికారులు చెప్తున్నారని గ్రామస్తులు పేర్కొంటున్నారు. మరో రూ.92 వేలు చెల్లిస్తేనే కొత్త ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేస్తామని విద్యుత్ అధికారులు చెప్తున్నారు. దీంతో గ్రామానికి త్రిఫేస్ సౌకర్యం ఉన్న రైతులకు ఎలాంటి ఉపయోగకరంగా లేకుండా పోతుంది.

సింగిల్ లైన్‌తో కాలిపోతున్న గృహోప కరణాలు

ట్రాన్స్‌ఫార్మర్ లేకపోవడంతో ఈదురు గాలలు, విద్యుత్ వస్తుపోతున్న సందర్భాల్లో ఇండ్లలోని బల్బులు, సర్వీస్ తీగలు, టీవీ, ఎల్ఈడీ తదితర గృహోపాకరణాలు కాలిపోతున్నాయి. చిదురు మొదురు వర్షాలకే కరెంటు పోతుంది. విద్యుత్ సరఫరాలో సైతం అంతరాయం కలుగుతుంది. రెండేళ్లగా తరుచు ఇలాంటి సంఘటనలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు రైతుల అవసరాన్ని గుర్తించి ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయాలి

కుడ్మెత భీంరావు, మెట్టపిప్రి

గ్రామానికి త్రీఫేస్ విద్యుత్ సౌకర్యం ఉంది. కానీ చేన్లలోని బోర్లకు ఉపయోగం లేకుండా పోతుంది. గ్రామంలో నలుగురు రైతుల చేన్లలో బోర్లు వేసుకున్నారు. మరి కొంత మంది బోర్లు వేసుకోవడానికి సిద్ధంగా ఉన్నారు. అధికారులు స్పందించి గ్రామంలో ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయాలి.

వివరాలు తెలుసుకుంటాను

రమేష్, ఏఈ కెరమెరి

ఈ సమస్య మా దృష్టికి వచ్చింది. రెండేళ్ల క్రితం జరిగిన విషయం. మొదలు పెట్టిన పనులు పూర్తి చేయాల్సి ఉంటుంది. ఈ సమస్యకు సంబందించిన పూర్తి వివరాలు తెలుసుకోవాల్సి ఉంది. గతంలో విధులు నిర్వహించిన ఏఈని సంప్రదించి ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయక పోవడాని గల కారణాలు తెలుసుకుంటాం.

ఉపాధి కల్పనకు సమన్వయంతో పని చేయాలి

- కలెక్టర్ వెంకటేష్ ధోత్రే

నవతెలంగాణ-ఆసిఫాబాద్



జిల్లాలోని నిరుద్యోగ యువతకు పరిశ్రమలు, వాణిజ్య రంగాలలో ఉపాధి కల్పనకు అధికారులు సమన్వయంతో పని చేయాలని కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. బుధవారం ప్రభుత్వం ఏర్పాటు చేసిన డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్‌చేంజ్ ఆఫ్ తెలంగాణ కార్యక్రమంలో భాగంగా జిల్లా స్థాయి కమిటీ సమావేశంలో అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని నిరుద్యోగ యువతకు పరిశ్రమలు, వాణిజ్య రంగాలలో ఉపాధి కల్పించేందుకు అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. ఔత్సాహిక నిరుద్యోగ యువత నుండి దరఖాస్తులు స్వీకరించి నైపుణ్యత, విద్యార్హత, నివాస ప్రాంతం మొదలైన ప్రాధాన్యతల ఆధారంగా ఉద్యోగ సమాచారాన్ని అందించాలని తెలిపారు. ఇంటర్‌నేట్ వేదికలలో మ్యానుఫ్యాక్చరింగ్, ఐటీ ఫార్మా, వ్యవసాయం ఇతర అనేక రంగాలకు సంబంధించి ప్రయివేట్ సంస్థల యాజమాన్యాలు నిరుద్యోగ యువతకు నైపుణ్యం, అనుభవం, అర్హతలను తెలియపరుస్తూ ఉద్యోగాలు ప్రకటిస్తున్నారని, ఈ క్రమంలో జిల్లాలోని నిరుద్యోగ యువతకు అవకాశాలపై అవగాహన కల్పించాలని సూచించారు. జిల్లాలోని యువతకు వివిధ కంపెనీల యాజమాన్యాలతో మాట్లాడి జాబ్ మేళాలను నిర్వహించి ఉపాధి కల్పించాలని తెలిపారు. అనంతరం ప్రధానమంత్రి విశ్వకర్మ పథకం క్రింద అందిన దరఖాస్తులపై తీసుకున్న చర్యల గురించి సమీక్షించారు. జిల్లాలో ప్రధానమంత్రి విశ్వకర్మ పథకం క్రింద చేతివృత్తుల వారు సుమారుగా 2,654 మంది దరఖాస్తు చేసుకున్నారని, ఇప్పటివరకు శిక్షణ పూర్తి చేసిన వారిలో 452 మందికి బ్యాంకుల నుండి ఎలాంటి షరతులు లేకుండా రుణాలు మంజూరు చేవామన్నారు. మిగతా దరఖాస్తులను త్వరగా పరిశీలించి అర్హత గల వారిని ఎంపిక చేసి శిక్షణ ఇవ్వాలని, పథకం క్రింద దరఖాస్తు చేసుకునేందుకు గ్రామాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ అశోక్, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి రమాదేవి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి దత్తారాం, జిల్లా పంచాయతీ అధికారి బిక్షపతి గౌడ్, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి లక్ష్మీనారాయణ, సిర్పూర్ కాగిత పరిశ్రమ ప్రతినిధులు, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాళ్లు, విశ్వకర్మ అమలు కమిటీ సభ్యులు ధోని శ్రీశైలం పాల్గొన్నారు.

బాలికా సంక్షేమంపై అధికారులు సమిష్టిగా కృషి చేయాలి

బాలికల సంరక్షణ, సంక్షేమంపై అధికారులు సమిష్టిగా కృషి చేయాలని కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. బుధవారం జిల్లా మహిళా, శిశుసంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ బాలికల దినోత్సవం, బేటి బచావో-బేటి పడావో దశాబ్ది ఉత్సవాలలో భాగంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జిల్లా సంక్షేమ శాఖ అధికారి ఆడెపు భాస్కర్‌తో కలిసి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం బాలికల సంక్షేమం కోసం బేటి బచావో-భేటీ పడావో పథకాన్ని ప్రారంభించి 10 సంవత్సరాలు పూర్తి అయినందున జిల్లాలో దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం జరుగుతుందని, బాలికల సంక్షేమం, సంరక్షణకు అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. బాలికల సంక్షేమానికి ప్రభుత్వాలు ఎన్నో చట్టాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్నాయని, బాలికల హక్కులను కాపాడుకుందామని, విద్యార్థినులు చదువుతో పాటు క్రీడారంగంలో రాణించాలన్నారు. ప్రపంచంలోని అనేక రంగాలలో మహిళలు ఉన్నత స్థాయిలో రాణిస్తున్నారని, వారి స్ఫూర్తితో బాలికలు ముందడుగు వేయాలన్నారు. అనంతరం జిల్లాలోని వివిధ పాఠశాలలలో బేటి బచావో-బేటి పడావో ఉత్సవాల సందర్భంగా నిర్వహించిన పోటీలలో గెలుపొందిన విద్యార్థినులకు ప్రశంసా పత్రాలు, బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జీసీడీఓ శకుంతల, జిల్లా బాలల సంరక్షణ అధికారి మహేష్, సఖి సిబ్బంది, జిల్లా మహిళా సాధికారత కేంద్రం ప్రతినిధులు శారద, మమత, రాణి, సాగర్, సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

కోచింగ్ లేకుండానే ప్రభుత్వ కొలువులు

- వరుసగా మూడు ఉద్యోగులకు ఎంపిక
- యువతకు ఆదర్శంగా నిలుస్తున్న రాంచందర్



నవతెలంగాణ-దహెగాం

ప్రస్తుతం ఏ ఉద్యోగం పొందలన్న పోటీ పెరిగింది. పోస్టులు తక్కువ అభ్యర్థుల సంఖ్య ఎక్కువగా ఉంటుంది. ప్రయివేట్ కోచింగ్‌లు తీసుకుంటు ఉద్యోగాలు సాధిస్తున్నారు. అయితే ఎలాంటి కోచింగ్ లేకుండా ప్రభుత్వ ఉద్యోగం సాధించలన్న లక్ష్యంతో పట్టుపట్టి ఒకటి కాదు..రెండు కాదు.. ఏకంగా మూడు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించి ఔరా అని పించాడు రాంచందర్. మండలం పెసరి కుంట గ్రామానికి చెందిన కామెరా హుక్లయ్య లక్ష్మీ దంపతులది సాధారణ వ్యవసాయ కుటుంబం. వీరికి ఉన్న ఐదు ఎకరాల వ్యవసాయ భూమి వీరి జీవనాధారం. ఈ దంపతులకు ఇద్దరు కూతుర్లు తిరుపతి దేవి, శ్రీదేవి, కుమారుడు రామచందర్ పోషిస్తున్నారు. నిరక్షరాస్యులైన తల్లిదండ్రులు వ్యవసాయాన్ని చేస్తూనే తమ పిల్లలను ఉన్నతంగా చదివించాలని ఆలోచించారు. కానీ పెద్ద కూతురు తిరుమల దేవిని తమ గ్రామంలో ఉన్న ప్రాథమిక విద్యను మాత్రమే చదివించగలిగారు. మిగతా ఇద్దరు పిల్లల పరిస్థితి అలా మారకూడదని ఆలోచించి వారిని ఉన్నతంగా చదివేందుకు ప్రోత్సహించారు. దీంతో రెండవ కూతురు శ్రీదేవి బీఎస్సీ నర్సింగ్ పూర్తి చేయగా కుమారుడు రామచందర్ ఎంఎస్సీ మ్యాథమెటిక్స్, టీటీసీ వరకు చదివించగలిగారు.

ఒకవైపు ట్యూషన్.. మరోవైపు ప్రిపరేషన్

ఉద్యోగం సాధించాలనే తపన ఉన్న ఆర్థికంగా ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొన్నాడు రామచందర్. కానీ ఈనాడు కూడా తన లక్ష్యాన్ని మరచి ఉండలేదు. లక్ష్యం సాధించే దిశగా ఒకవైపు చదువుకుంటూనే మరోవైపు చదువు మార్గంలోనే ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు ట్యూషన్ మార్గాన్ని ఎంచుకున్నాడు. ఆలోచన వచ్చిందే తడవుగా తన సమీపంలోని పదవ తరగతి, ఇంటర్ విద్యార్థులకు ట్యూషన్లు చెప్పడం ప్రారంభించాడు. వచ్చిన ఆదాయంలో తన సొంత అవసరాలకు వినియోగించుకుంటూ తల్లిదండ్రులకు భారం కాకుండా ఖాళీ సమయంలో ప్రిపరేషన్ మొదలు పెట్టాడు. అనతి కాలంలోనే ప్రభుత్వం నోటిఫికేషన్లు జారీ చేయడం వెనువెంటనే పోటీ పరీక్షలకు హాజరై వరుసగా మూడు ప్రభుత్వ ఉద్యోగాలను కొల్లగొట్టాడు. మొదటగా ఎస్‌జీటీకి ఎంపికై బెజ్జూరు మండలం కృష్ణపల్లి ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడిగా గత నెల రోజుల క్రితం విధుల్లో చేరాడు. అనంతరం గ్రూప్ ఫోర్‌లో కూడా ఉద్యోగం సాధించాడు. వెంటనే వారం రోజుల క్రితం టీజీఎస్‌పీడీసీఎల్‌లో జూనియర్ అసిస్టెంట్‌గా కూడా ఎంపిక అయ్యాడు. ఉపాధ్యాయ వృత్తికి రాజీనామా చేసి ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని విద్యుత్ సర్కిల్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్‌గా బాధ్యతలు చేపట్టాడు. సాధన చేస్తే తప్పకుండా ఉద్యోగాలు సాధించవచ్చని రామ్ చందర్ నిరూపించాడు.



గ్రూప్-1 సాధించడమే లక్ష్యం



కామెర రాంచందర్

ప్రభుత్వ ఉద్యోగం సాధించలనే లక్ష్యంతో పట్టుదలతో చదివాను. యువత అనుకుంటే ఈ ప్రపంచంలో సాధించలేదు. మూడు ఉద్యోగాలను ఏకకాలంలో సాధించడానికి ఒక రకంగా నా మేనమామ ప్రభుత్వ ఉపాధ్యాయుడు వెంకటేష్ ఆదర్శం. ఆయన సలహాలు సూచనలను పాటిస్తూ ప్రిపరేషన్‌తో ఉద్యోగాలను సాధించాను. రాబోయే రోజుల్లో గ్రూప్ వన్ సాధించి నాలాంటి పేద మధ్యతరగతి యువకులకు చేయూతనందించడమే లక్ష్యం.

ఉపాధ్యాయులు సంజాయిషీ ఇవ్వాలి



నవతెలంగాణ-సిర్పూర్(టి)

ఉపాధ్యాయులు ఉన్నతాధికారులకు సమాచారం ఇవ్వకుండా సెలవుపై వెళ్లడంతో జిల్లా విద్యాధికారి యాదయ్య ఆగ్రహం వ్యక్తీ చేశారు. బుధవారం మండలంలోని చింతకుంట గ్రామంలోని మండల ప్రాథమికోన్నత పాఠశాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుల పనితీరుపై మండిపడ్డారు. ఎస్ఏ హింది టి.రమేష్, ఎస్ఏ సోషల్ ఎం.శ్రీలక్ష్మి, సెకండరీ టీచర్ కృష్ణ పై అధికారుల అనుమతి లేకుండా గైర్హాజరుగా ఉన్నట్టు గుర్తించారు. దీంతో వారి ఒకరోజు వేతనాన్ని నిలుపుదల చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. అదేవిధంగా వందన అనే సెకండరి గ్రేడ్ టీచర్ గత సంవత్సరం డిసెంబర్ మాసం పదవ తేదీ వరకు మెటర్నరీ, డిసెంబర్ 11 నుండి ఈనెల 29 వరకు హాజరు పట్టికలో ఖాళీగా ఉండడం సెలవు పై తరచుగా పాఠశాల హాజరు కాలేకపోవడం గమనించి ఉపాధ్యాయురాలుని సంజాయిషీ కోరుతు ఉత్తర్వులు జారీ చేశారు.

కేజీబీవీ సందర్శన

పదవ తరగతి పబ్లిక్ పరీక్షకు హాజరు కాబోయే విద్యార్థుల ఉత్తీర్ణత శాతాన్ని పెంచేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని విద్యార్థులు కూడా కష్టపడి చదివి ఉత్తీర్ణులు కావాలని జిల్లా విద్యాధికారి యాదయ్య అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని కస్తూరిబా బాలికల ఉన్నత పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా భోజన సామాగ్రి, పాఠశాల వసతులను పరిశీలించారు. 10వ తరగతి విద్యార్థులను ప్రశ్నలు అడిగి జవాబులు రాబట్టారు. ఉపాధ్యాయులు ఉత్తీర్ణత శాతం సాధించడానికి తీసుకుంటున్న చర్యలను అడిగారు. 10వ తరగతి విద్యార్థులకు నిర్వహించే పరీక్షల వివరాలను తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు.

ఇందిరమ్మ ఇండ్లకు జీపీ కార్మికుల దరఖాస్తు



నవతెలంగాణ-రెబ్బెన

ఉదయం నుండి సాయంత్రం వరకు రోడ్డు, మురికి కాలువలు శుభ్రం చేస్తూ ప్రజల ఆరోగ్యాన్ని కాపాడుతూ తమ ఆరోగ్యాన్ని పనంగా పెడుతున్న సఫాయి కార్మికులకే నిలువ నీడ లేదని పంచాయతీ కార్మికులు అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపులో తమకు తొలి ప్రాధాన్యత ఇవ్వాలని కోరుతూ బుధవారం ఎంపీడీఓ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ రాజన్నకు తెలంగాణ బొగ్గు గనుల కాంట్రాక్టు కార్మిక సంఘం బెల్లంపల్లి ఏరియా అధ్యక్షులు అంబాల ఓదెలుతో కలిసి దరఖాస్తులు ఇచ్చారు. ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న కార్మికులకు గ్రామ పాలన సభలో ఇందిరమ్మ ఇండ్ల జాబితాలో వీరి పేర్లు రాలేదని తెలిపారు. మళ్లీ దరఖాస్తులు చేసుకోవాలని చెప్పాడంతో చేసుకుంటున్నామని పేర్కొన్నారు. నిరుపేదలైన గ్రామపంచాయతీ కార్మికులు అర్హులుగా కనబడటం లేదా అని ఓదేలు ప్రశ్నించారు. ఇండ్లు ఉన్నవారికే ఇల్లు ఇవ్వడం కాకుండా నిజమైన లబ్ధిదారులకు ఇండ్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యాక్రమంలో ఇగురం నర్సయ్య, కొండాలక్ష్మి, గోగర్ల రాజమ్మ, కుడి శోభా, రెడ్డి రాజేశ్వరీ పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు పకడ్బందీగా చేపట్టాలి



నవతెలంగాణ-సిర్పూర్(టి)

గ్రామీణ ప్రాంతాలలో ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న పనులను పకడ్బందీగా నిర్వహించాలని డీపీఓ బిక్షపతి గౌడ్ అన్నారు. బుధవారం ఎంపీడీ సత్యనారాయణతో కలిసి పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బందికి అవగాహన కల్పించారు.గ్రామ పంచాయతీ నర్సరీల్లో నాణ్యమైన విత్తనాలు కొనుగోలు చేసి నాటిన విత్తనాలను ఫారెస్ట్ అధికారుల సహకారంతో వంద శాతం మొక్కలు పెరిగేలాగా చూడాలన్నారు. గ్రామాలలో ట్రాక్టరు ద్వార ఇంటింటికీ సేకరించిన తడిపొడి చెత్తగా వేరు చేసి చెత్తను ఎరువుగా మార్చాలన్నారు. రాబోవు వేసవి కాలంలో ప్రజలకు తాగు నీటి సమస్య రాకుండా నీటి సదుపాయం కలిగిన బావులను గుర్తించాలని, చేతి పంపులు రిపేరు చేయించాలని, ఎంజీఎన్ఆర్ఈజీస్ యాక్షన్ ప్లాన్ ప్రకారం మార్చి 31లోప పూర్తి చేయాలను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు.

ఆదివాసీ కొలావార్ సంక్షేమ సంఘం కార్యవర్గం ఎన్నిక

నవతెలంగాణ-దహెగాం



మండల కేంద్రంలోని భీమదేవర జెండా ప్రాంగణంలో బుధవారం ఆదివాసీ కోలవార్ మండల నూతన కార్యవర్గం ను ఎన్నుకున్నట్లు రాష్ట్ర అధ్యక్షుడు పోచయ్య తెలిపారు. మండల గౌరవ అధ్యక్షులుగా బుర్స రవీందర్, మండల అధ్యక్షులుగా టేకం సుధాకర్, ఉపాధ్యక్షులుగా ఎరుగటి రాజన్న, ప్రధాన కార్యదర్శిగా కొడిపే నవీన్, సహాయక కార్యదర్శిగా ఆత్రం మొండయ్య, సంయుక్త కార్యదర్శిగా టేకం గొంతయ్య, సాంస్కృతిక కార్యదర్శిగా బొలిశెట్టి వెంకటేష్, కోశాధికారిగా మానేపల్లి లచ్చన్న, కార్యవర్గ సభ్యులుగా కత్తెర్ల సంతోష్, నాయిని గుంతయ్య, కొద్దిని లచ్చన్న, మెట్టుపల్లి రమేష్‌లను ఎన్నుకున్నట్టు పేర్కొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎన్నికైన నూతన మండల కార్యవర్గం కొలవార్ సమాజం, మన హక్కులు, అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు బుర్స గోపాల్, యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు గోగుల రాజన్న పాల్గొన్నారు.

మాజీ కౌన్సిలర్‌కు బీఆర్ఎస్ నాయకుల పరామర్శ

నవతెలంగాణ-జైపూర్



చెన్నూర్ మున్సిపాల్టీ మాజీ కౌన్సిలర్ రేవెల్లి మహేష్‌ను బుధవారం బీఆర్ఎస్ నాయకులు పరామర్శించారు. బీఆర్ఎస్ నియోజకవర్గం నాయకులు డాక్టర్ రాజారమేష్‌తో పాటు పలువురు బీఆర్ఎస్ నాయకులు మహేష్ తాత రేవెల్లి పోశం మృతి చెందిన విషయం తెలిసి మృతదేహానికి పూల వేసి నివాళ్ల అర్పించారు. అనంతరం రేవెల్లి పోశం అంతిమయాత్రలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మాజీ ఎంపీపీ మంత్రి బాపు, వైస్ ఎంపీపీ బాపురెడ్డి, మాజీ జడ్పీటీసీ మోతె తిరుపతి, నాయకులు నాయిని సతీష్, జైపూర్ మండల నాయకులు బడుగు రవి, యూత్ నాయకులు నాయబ్, ప్రశాంత్, తిరుపతి, అవినాష్ పాల్గొన్నారు.

విద్యార్థులకు బహుమతుల ప్రదానం

నవతెలంగాణ-జైపూర్



భీమారం మండల కేంద్రంలో గల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు బుధవారం స్థానిక తహసీల్దార్ సదానందం బహుమతులు అందజేశారు. పాఠ్యాంశాల్లో ప్రతిభ కనబరుస్తున్న విద్యార్థులను గుర్తించిన స్థానికులు విద్యార్థులకు బహుమతులు అందజేసి ప్రోత్సహించడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో బహుమతులు సమకూర్చిన రేషవేణి శ్రీనివాస్, సతీష్, శివతో పాటు పాఠశాల ప్రధానోపాధ్యాయులు స్వరూప, ఉపాధ్యాయులు రవీంద్ర చారి పాల్గొన్నారు.

కుటీర పరిశ్రమల స్థాపనకు ప్రభుత్వం చేయూత

నవతెలంగాణ-తాండూర్



మహిళలు నిరుద్యోగులు కుటీర పరిశ్రమలు నెలకొల్పేందుకు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నేషనల్ లైవ్ స్టాక్ మిషన్(జాతీయ పశువుల మిషన్) గ్రామీణ యువతకు చేయూతనందిస్తుందని పశువైద్యాధికారి పీవీ నరసింహారావు తెలిపారు. బుధవారం నిరుద్యోగ యువతి యువకుల కోసం కేంద్ర ప్రభుత్వం అమలు పరుస్తున్న నేషనల్ లైవ్ స్టాక్ మిషన్ విధివిధానాల గురించి వివరించారు. ఈ పథకం కింద కేంద్ర ప్రభుత్వం రూ.20 లక్షల నుంచి రూ.కోటి వరకు రుణ సదుపాయం కల్పించిందని తెలిపారు. ఈ పథకం కింద ఎంపికైన లబ్ధి దారులు మంజూరైన రుణంలో 10 శాతం వాటా చెల్లించాల్సి ఉంటుందన్నారు. 30 శాతం బ్యాంకులు రుణం అందజేస్తాయని తెలిపారు. క్షేత్రస్థాయిలో యూనిట్ పనితీరును రాష్ట్ర స్థాయి కార్యనిర్వాహక కమిటీ సభ్యులు పరిశీలిస్తారని తెలియజేశారు. ఏడాదికి రెండుసార్లు తనిఖీ నిర్వహించి ఆ యూనిట్లకే రాయితీలు చేస్తారని తెలిపారు. 3 సంవత్సరాల పిదప మంజూరైన రుణంలో 50 శాతం రాయితీ వర్తిస్తుందన్నారు. ఈ పథకం కింద రైతులు, స్వయం సహా యక మహిళా సంఘాల సభ్యులు, ఉమ్మడిగా(సమూహం), నిరుద్యోగులైన యువతతో పాటు వ్యక్తిగతంగా దరఖాస్తులు చేసుకోవచ్చునని తెలిపారు. నేషనల్ లైవ్ స్టాక్ పథకం కింద గొర్రెలు, మేకలు, పందులు, కోళ్లు, పశుగ్రాసం, దాణా పరిశ్రమలను నెలకొల్పుకోవచ్చునని తెలియజేశారు. రైతులు, మహిళలు, నిరుద్యోగ యువత సంప్రదించాలని కోరారు.

ప్రజా సేవా ద్వారానే సమాజంలో గుర్తింపు



నవతెలంగాణ-లక్షెట్టిపేట

ప్రజా సేవా ద్వారానే సమాజంలో మంచి గుర్తింపు వస్తుందని కమ్యూనిటీ అండ్ రూరల్ డెవలప్ మెంట్ సొసైటీ చైర్మన్ ఫ్రాంక్ విశ్వనాథ్ పేర్కొన్నారు. బుధవారం హైదరాబాద్‌లోని మేడిపల్లిలోని తమ కార్యాలయంలో కమ్యూనిటీ అండ్ రూరల్ డెవలప్ మెంట్ సొసైటీ ద్వారా నిర్వహించే బాలబాట కార్యక్రమంలో ఏరియా కో ఆర్డినేటర్‌గా పది సంవత్సరాల పాటు పలు సేవా కార్యక్రమాలతో పాటు సాయంత్రం పిల్లలకు ట్యూషన్ చెప్పించడం, విద్య ప్రాముఖ్యతపై అవగాహన, తదితర అంశాలపై చేసిన సేవలను గుర్తించి రజతోత్సవ వేడుకల్లో పట్టణానికి చెందిన తొగరు రాజును ఘనంగా సన్మానించి, జ్ఞాపిక, ప్రశంసా పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మారుతున్న సమాజంలో ఎన్నో రుగ్మతలు ఉన్నాయన్నారు. వాటిని రూపుమాపడానికి ప్రతి ఒక్కరు ముందుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ ఫ్రాంక్ విశ్వనాథ్ జర్మనీ, ముఖ్య అతిథి శ్రవణ్, సొసైటీ డైరెక్టర్లు రజిని, మేరీ, అనిత, తెలంగాణ డిప్యూటీ డైరెక్టర్ దివ్య, పుష్ప పాల్గొన్నారు.

నేత్రదాత కృష్ణవేణి జ్ఞాపకార్థం అన్నదానం



నవతెలంగాణ-తాండూర్

జనహిత సేవా సమితి ఆధ్వర్యంలో బుధవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. బెల్లంపల్లి పట్టణం కాంట చౌరస్తా పల్లెటూరి బస్టాండ్ వద్ద నిర్వహించిన 311వ అన్నదాన కార్యక్రమం విజయవంతంగా ముగిసింది ఈ కార్యక్రమంలో జనహిత సేవా సమితి అధ్యక్షుడు ఆడెపు సతీష్ మాట్లాడుతూ నేత్రదాత డోలి కృష్ణవేణి జ్ఞాపకార్థం జనహిత అన్నపూర్ణ శాశ్వత అన్నదాతలు యాచకులకి, నిరుపేదలు, కూలీలు, చిరువ్యాపారులు, బాటసారులకి ఒక పూట ఆకలి తీర్చేందుకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుమారు 180 మందికి అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో జనహిత సేవా సమితి గౌరవ సలహాదారులు కందుల రాజన్న, కార్యవర్గ సభ్యులు డోలి సుకుమార్, ఎగ్గలవు గురుస్వామి, మేరుగు దేవయ్య, నిచ్చకోల గురుస్వామి పాల్గొన్నారు.

డాక్టరేట్ అందుకున్న మండల ప్రత్యేక అధికారి



నవతెలంగాణ-లక్షెట్టిపేట

జిల్లా సహకార శాఖ అధికారి, మండల ప్రత్యేక అధికారి బి సంజీవరెడ్డి ఏషియన్ ఇంటర్నేషనల్ రిసర్చ్ కల్చరర్ యూనివర్సిటీలో డాక్టరేట్‌ను అందుకున్నారు. బుధవారం తమిళనాడు హోసూర్ పట్టణంలో అందజేశారు. సహకార సంఘాల బలోపేతాని కృషి చేసి, సామాజిక సేవలో మానవత్వం చాటుకున్న గొప్ప వ్యక్తి అని అభిర్ణిస్తూ ఆ సంస్థ ఇస్తున్నట్టు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు అధికారులు సంజీవరెడ్డికి అభినందనలు తెలియజేశారు.

బెల్లంపల్లిలో అక్రమ నిర్మాణాల కూల్చివేత

నవతెలంగాణ-తాండూర్



బెల్లంపల్లి పట్టణంలోని రెండవ వార్డులో అక్రమంగా నిర్మించిన కాంపౌండ్ వాల్ నిర్మాణాన్ని రెవెన్యూ, మున్సిపల్ అధికారులు బుధవారం కూల్చివేశారు. రెండవ వార్డులో అంగన్‌వాడీ కేంద్రానికి కేటాయించిన స్థలాన్ని రాజకీయ పలుకుబడి గల వ్యక్తి ఆక్రమించి కాంపౌండ్ వాల్ నిర్మించగా స్థానికులు బెల్లంపల్లి తహసీల్దార్ జ్యోత్స్నకు ఫిర్యాదు చేశారు. ఆక్రమణకు గురైన భూమిని కాపాడి అంగన్‌వాడీ భవన నిర్మాణానికి కేటాయించాలని విన్నవించారు. స్పందించిన తహసీల్దార్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు బుధవారం మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు పోలీస్ అధికారులతో అక్రమ కాంపౌండ్ వాల్ నిర్మాణాన్ని జేసీబీతో కూల్చివేయించారు. అక్రమార్కులు జేసీబీకి అడ్డు తగులుకొని అధికారులతో వాగ్వివాదానికి దిగారు. ప్రభుత్వం మాది కూల్చడానికి మీరెవరు అంటూ అధికారుల చర్యలకు అడ్డుపడ్డారు. గమనించిన స్థానిక ప్రజలు అక్రమార్కులతో వాగ్వివాదం చోటు చేసుకుంది. ఆక్రమించిన స్థలాన్ని స్వాధీనం చేసుకొని అంగన్‌వాడీ భవనానికి కేటాయించవలసిందేనని పట్టుబట్టారు. ఎట్టకేలకు రెవెన్యూ మున్సిపల్ అధికారులు పోలీస్ అధికారుల సహాయంతో అక్రమ కట్టడాలను కూల్చివేశారు. ప్రభుత్వ స్థలాన్ని స్వాధీనం చేసుకొని హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేశారు. బెల్లంపల్లి పట్టణ పరిధిలోని సర్వే నంబర్ 170 ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణాలు చేపడితే చర్యలు తీసుకోవడం జరుగుతుందని తహసీల్దార్ జ్యోత్స్న హెచ్చరించారు.

ప్రభుత్వ భూములను కాపాడుకునే బాధ్యత ప్రజలదే

భావితరాల భవిష్యత్తు కోసం ప్రజల సంక్షేమం ప్రభుత్వ కార్యకలాపాల నిర్వహణ కోసం భూములను కాపాడుకునే బాధ్యత ప్రజలపై ఉందని తహల్దార్ జ్యోత్స్న తెలిపారు. రాబోయే రోజుల్లో ప్రభుత్వ కార్యకలాపాలకు భూమి అవసరం ఉంటుందని తెలిపారు. ప్రభుత్వ భూములు కాపాడేందుకు ప్రజలు స్వచ్ఛంద సేవా సంస్థలు ముందుకు రావాలన్నారు. ప్రభుత్వ భూముల ఆక్రమణలకు సంబంధించిన సమాచారం అందిస్తే ఉన్నతాధికారుల సహకారంతో చర్యలు తీసుకుంటామని తెలిపారు.

మహిళలకు రక్షణ కల్పించడమే ప్రధాన లక్ష్యం



● మంచిర్యాల డీసీపీ ఏ భాస్కర్

నవతెలంగాణ-మంచిర్యాల

మహిళల రక్షణ, భద్రతే ప్రధాన లక్ష్యంగా జిల్లా పోలీస్ యంత్రంగం పని చేస్తోందని మంచిర్యాల డీసీపీ ఏ.భాస్కర్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని డీసీపీ కార్యాలయంలో మంచిర్యాల పోలీస్‌స్టేషన్ పరిధిలోని ప్రభుత్వ మహిళా కళాశాలల ప్రిన్సిపాళ్ల, బాలికల పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ప్రభుత్వ ప్రయివేట్ బాలికల, మహిళా వసతి గృహాల నిర్వాహకులు, వార్డెన్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ హాస్టళ్లలో తీసుకోవాల్సిన భద్రతా పరమైన చర్యల గురించి వివరించారు. సీసీ కెమెరాల ప్రాముఖ్యత, సెక్యూరిటీ గార్డుల ఏర్పాటు ఆవశ్యకతను వివరించి, పలు సూచనలు చేశారు. హాస్టళ్లలో తప్పనిసరిగా సీసీ టీవీ కెమెరాలు 30 రోజుల నిడివి సామర్థ్యం కలిగినవి ఏర్పాటు చేసుకోవాలని, హాస్టల్ పరిసరాలు వెలుతురు కలిగి ఉండాలని, హాస్టల్‌లో పనిచేస్తున్న సిబ్బంది పూర్తి సమాచారం కలిగి ఉండాలన్నారు. బాలికల ప్రవర్తన, వారి కదలికలు గమనించాలని వారితో ప్రేమగా మాట్లాడి వారి మానసిక ప్రవర్తనను అబ్జర్వ్ చేయాలన్నారు.ఏవైనా ఇబ్బందులు ఎదురైతే వారి తల్లిదండ్రుల దృష్టికి తీసుకెళ్లాలన్నారు. ఇబ్బందికరమైన లేదా ప్రమాదకరమైన పరిస్థితులు ఉన్నా, వసతి గృహాల ప్రాంతంలో ఎవరైనా అనుమానాస్పదంగా కనిపించినా.. ఇబ్బందులకు గురిచేస్తున్నారనే సమాచారం తెలిసినా వెంటనే స్థానిక పోలీసుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు. కార్యక్రమంలో మంచిర్యాల ఏసీపీ ఆర్ ప్రకాష్, పట్టణ సీఐ ఎస్ ప్రమోద్ రావు, షీ టీమ్ ఇన్‌చార్జి హైమ పాల్గొన్నారు.

సీపీఆర్ఎం స్కీంలో చేరేందుకు రూ. 60 వేలు చెల్లించాలి

నవతెలంగాణ-జైపూర్

సింగరేణి సంస్థలో పని చేసి పదవీ విరమణ పొందిన ఉద్యోగులు యాజమాన్యం రూపొందించిన కంట్రిబ్యూటరీ పోస్ట్ రిటైర్మెంట్ మెడికేర్ స్కీం (సీపీఆర్ఎంఎస్)లో చేరాలంటే ప్రీమియం రూ. 60 వేలు చెల్లించాలని యాజమాన్యం నిర్ణయించింది. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసిన యాజమాన్యం గతంలో ఈ స్కీంలో చేరిన వారు రూ. 40 వేలు చెల్లించగా కొత్తగా చేరాలనుకునే వారు రూ. 60 వేలు చెల్లించాలని ఉత్తర్వుల్లో పేర్కొంది. ఈ పథకంలో చేరిన రిటైర్డ్ ఉద్యోగితో పాటు ఆయన భార్యకు జీవిత కాలంలో రూ.8 లక్షల వరకు సంస్థ ద్వారా ఒప్పందం కుదుర్చుకున్న ఆసుపత్రుల్లో వైద్య సేవలు అందించనున్నారు. రూ.40 వేలు చెల్లించడం కోసం వెనుకా ముందు ఆలోచించిన ఉద్యోగులు చాలా మంది ఈ స్కీంలో చేరకుండా మిగిలిపోగా ఇప్పుడు అదనంగా మరో రూ. 20 చెల్లించడానికి ఎవరు ముందుకు వస్తారనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. 2018లో అందుబాటులోకి ఈ స్కీమ్ అమల్లోకి తెచ్చింది. ఈ స్కీంలో చేరిన ఉద్యోగితో పాటు ఆయన భార్యకు జీవిత కాలంలో రూ. 8 లక్షల వరకు ఇన్ పేషెంట్‌గా వైద్య సేవలు అందిస్తుండగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఇన్ పేషెంట్ వైద్య సేవలు రూ.10 లక్షలకు పెంచుతామని గతంలో ప్రకటించారు. కాని ఇప్పటి వరకు అది అమలులోకి రాకపోగా పుండు మీద కారం చల్లినట్లు యాజమాన్యం ప్రీమియం పెంచడం ఇబ్బందిగా మారిందని పలువురు అనుకుంటున్నారు. ఉద్యోగి మృతి చెంది ఆయన భార్య ఉద్యోగంలో చేరి పదవీ విరమణ పొందుతున్నప్పుడు ఆమె ఒక్కరికే రూ. 60 వేలు చెల్లించి స్కీంలో చేరాలంటే వెనుకా ముందు ఆలోచించాల్సిన పరిస్థితి ఎదురువుతోంది. ఇలాంటి పరిస్థితుల్లో యాజమాన్యం మరో మారు పునరాలోచన చేయాలని పలువురు కోరుతున్నారు.

ONE FAMILY. ONE VISION. ONE MISSION
THE SINGARENI COLLIERIES COMPANY LIMITED
SCCL

అటవీ అధికారుల దాడిని నిరసిస్తూ రాస్తారోకో

● ప్రధాన రహదారిపై రెండు గంటలు స్తంభించిన రాకపోకలు



నవతెలంగాణ-జన్నారం

మండలంలోని తపాల్‌పూర్ చెక్‌పోస్టు వద్ద అటవీ అధికారులు దాడి చేశారని నిరసిస్తూ స్థానికులు రాస్తారోకో నిర్వహించారు. బుధవారం మండల కేంద్రంలోని బస్టాండ్ ఎదుట రాస్తారోకో చేపట్టడంతో రెండు గంటలపాటు రాకపోకలు నిలిచిపోయాయి. మంగళవారం రాత్రి జన్నారం పట్టణానికి చెందిన డ్రైవర్ మోబిన్ అనే వ్యక్తిని ఫారెస్ట్ అధికారులు తపాలాపూర్ చెక్‌పోస్టు వద్ద కొట్టారని ఆరోపించారు. వెంటనే వారిపై కేసు నమోదు చేయాలన్నారు. స్థానిక ఎస్ఐ రాజవర్ధన్ ఘటనాస్థలానికి చేరుకొని మోబిను కొట్టిన వారిపై కేసు నమోదు చేస్తామంటూ ధర్నా విరమించాలని ఆందోళన కారులను కోరారు. అయినా వినకపోవడంతో లక్షెట్టిపేట సీఐ అల్లం నరేందర్, దండేపల్లి ఎస్ఐ ఉదయ్ కిరణ్ సంఘటన స్థలానికి చేరుకొని ధర్నా చేస్తున్న వారితో మాట్లాడారు. డీఎఫ్ఓ వచ్చి సమాధానం చెప్పాలని స్థానిక ఎఫ్ఆర్ఓలను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. లేకుంటే ధర్నా విరమించేది లేదని భీష్మించుకు కూర్చున్నారు. సీఐ అల్లం నరేందర్ డీఎఫ్ఓ శివ ఆసీస్ సింగ్‌తో ఫోన్‌లో మాట్లాడించిన ధర్నాను విరమించలేదు. పోలీసులు హెచ్చరించిన రాస్తారోకోని విరమించకపోవడంతో, స్థానిక ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ఫోన్ ద్వారా అధికారులతో మాట్లాడి, దారిని క్లియర్ చేయాలని అక్కడి నుంచి వెళ్లి డీఎఫ్ఓ కార్యాలయం ముందు కూర్చోవాలని ఆందోళనకారులను సూచించారు. దీంతో అక్కడికి వెళ్లిన ఆందోళన కారులతో డీఎఫ్ఓ మాట్లాడాగా సీఐ నరేందర్ దాడి చేసిన అధికారులపై కేసు నమోదు చేస్తామనడంతో ఆందోళన విరమించారు.

పెర్క్స్‌పై ఇన్‌కమ్ టాక్స్ రద్దుకు కృషి

నవతెలంగాణ-నస్పూర్



పెర్క్స్ పై ఇన్కమ్ టాక్స్ రద్దుకై ఐఎన్టీయూసీ కృషి చేస్తోందని శ్రీరాంపూర్ బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ జెట్టి శంకర్‌రావు అన్నారు. బుధవారం ఆర్కే-7 గనిలో నిర్వహించిన గేట్ మీటింగ్‌కు ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా గనిలోని ప్రతి డిపార్ట్ మెంట్ కార్మికులను కలిసి వారి సమస్యలు తెలుసుకుని ఆ సమస్యలపైన గని మేనేజర్‌కు వివరించారు. కార్మికుల సమస్యలపై సానుకూలంగా స్పందించి ఆ సమస్యలను వెంటనే పరిష్కారిస్తామని మేనేజర్ హామీ ఇచ్చారు. అనంతరం వారు మాట్లాడుతూ ఇన్కమ్ టాక్స్ రద్దుతో పాటు కార్మికుల సొంత ఇంటి కల నెరవేర్చడం కోసం ఐఎన్టీయూసీ కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ జనరల్ సెక్రెటరీ గరిగే స్వామి, కేంద్ర ఉపాధ్యక్షుడు కలవైన శ్యామ్, జనరల్ సెక్రెటరీ ఏనుగు రవీందర్‌రెడ్డి, డిప్యూటీ జనరల్ సెక్రెటరీ పేరం రమేష్, కేంద్ర కార్యదర్శి మెండ వెంకటి, పి వెంకటేశ్వర్లు, పిట్ సెక్రెటరీ శ్రీకాంత్, నాయకులు రౌతు సత్యనారాయణ, జక్కుల సాగర్ పాల్గొన్నారు.

పల్లెల్లో పర్యటించిన ఆపరేషన్ స్మైల్ బృందం



నవతెలంగాణ-జైపూర్

పాఠశాలను వదిలిన విద్యార్థులు తిరిగి పాఠశాలకు చేరుకున్నారు. భీమారం మండల కేంద్రంతో పాటు మద్దికల్, ఆరెపల్లి గ్రామాలలో బుధవారం పర్యటించిన ఆపరేషన్ స్మైల్ బృందం బడిబయటి పిల్లలను గుర్తించారు. ఈ క్రమంలో 10వ తరగతికి చెందిన విద్యార్థులు జశ్వంత్, అజయ్‌కుమార్, రామ్ చరణ్, 9వ తరగతికి చెందిన విద్యార్థులు రాజ్‌కుమార్, 6వ తరగతికి చెందిన రామ్ చరణ్‌లు పాఠశాలను వదిలినట్లు తెల్సుకున్నారు. బడిబయట తిరుగుతున్న ఈ విద్యార్థులను భీమారం ఎస్ఐ శ్వేత ఆధ్వర్యంలో జైపూర్ ఏఎస్ఐ నాగరాజు, చైల్డ్ వెల్ఫేర్ ఆఫీసర్ ఇందిర, లేబర్ ఆఫీసర్ సత్యనారాయణ స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చేర్పించారు. క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరు కావాలని తెలుపడంతో పాటు విద్యార్థులు గైర్హాజర్ కాకుండా చర్యలు తీసుకోవాలని పాఠశాల ప్రధనోపాధ్యాయులను కోరారు. ఈ కార్యక్రమంలో ఆపరేషన్ స్మైల్ బృందం హెడ్ కానిస్టేబుల్ జగన్మోహన్ గౌడ్, గోవింద్ సింగ్, స్పెషల్ కానిస్టేబుల్ మహేష్ బాబు, ఉమెన్ కానిస్టేబుల్ మనిషా, పాఠశాల ప్రదానోపాధ్యాయులు వెంకటేశ్వర్ రావు, సీఆర్పీ సాగర్‌లు పాల్గొన్నారు.

జాన్‌వేస్లీని నాయకుల అభినందనలు

నవతెలంగాణ-మంచిర్యాల



సంగారెడ్డిలో నిర్వహించిన సీపీఐ(ఎం) రాష్ట్ర 4వ మహా సభలో నూతన రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికైన జాన్‌వేస్లీని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి సంకె రవి బుధవారం కలిసి పుష్ప గుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. గత 20 సంవత్సరాలుగా మంచిర్యాల జిల్లాతో అనుబంధలున్నాయని విద్యార్థి దశ నుంచే ప్రజా ఉద్యమల్లో ఉన్న జాన్‌వేస్లీ రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నిక కావడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో గోమాస ప్రకాష్, కనికారపు అశోక్, ఎర్మా పున్నం, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాల్గొన్నారు.

విశ్రాంత ఉద్యోగులకు చివరి అవకాశం

నవతెలంగాణ-మందమర్రి

సింగరేణి విశ్రాంత ఉద్యోగులకు మెడికల్ కార్డు కంట్రిబ్యూటరీ పోస్ట్ రిటైర్‌మెంట్ మెడికల్ స్కీం, నాన్ ఎగ్జిక్యూటివ్ దరఖాస్తు చేసుకోవడానికి చివరి అవకాశం కల్పిస్తున్నట్లు పర్సనల్ మేనేజర్ శ్యాంసుందర్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సింగరేణి కార్పొరేట్ సర్క్యులర్ ప్రకారం మెడికల్ కార్డు పొందని అర్హత కలిగిన విశ్రాంత ఉద్యోగులు రూ.60 వేల కంట్రిబ్యూషన్‌తో ఈ పథకంలో చేరవచ్చని తెలిపారు. మెడికల్ కార్డుదారు సదావకాశాన్ని మార్చి 31 లోపు ఉపయోగించుకోవాలని పేర్కొన్నారు. సభ్యులుగా ఉన్నవారు లైవ్ సర్టిఫికెట్ సమర్పించడానికి ప్రస్తుతం ఉన్న పద్ధతులుతో పాటుగా ఇమెయిల్ సౌకర్యాన్ని కల్పించినట్లు తెలిపారు.

రోడ్డు నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలి

● ప్రాజక్టు స్క్రీనింగ్ కమిటీ నోడల్ అధికారి డా.సి సువర్ణ

నవతెలంగాణ-నస్పూర్



రాష్ట్రంలో ఎంపిక చేయబడిన అటవీ డివిజన్‌లలో సరైన అనుమతులతో రోడ్లు, బాలన్సింగ్ రిజర్వాయర్ నిర్మాణాలకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ప్రాజక్టు స్క్రీనింగ్ కమిటీ నోడల్ అధికారి డా. సి సువర్ణ అన్నారు. బుధవారం హైదరాబాద్‌లోని అరణ్య భవనంలో గల పీసీసీఎఫ్ కార్యాలయం నుంచి ఇరిగేషన్, క్యాట్, ఇతర ఉన్నతాధికారులతో కలిసి జూమ్ మీటింగ్ ద్వారా ప్రాజక్టు స్క్రీనింగ్ కమిటీలోని జిల్లాల కలెక్టర్లు, అటవీ అధికారులు, అదనపు కలెక్టర్లు, అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాజక్టు స్క్రీనింగ్ కమిటీ నోడల్ అధికారి మాట్లాడుతూ రాష్ట్రంలోని ఎంపిక చేయబడిన అటవీ డివిజన్లలో ప్రజల సౌకర్యార్థం రహదారుల నిర్మాణానికి అవసరమైన అనుమతులతో ప్రతిపాదనలు సిద్ధం చేయాలని తెలిపారు. మంచిర్యాల డివిజన్ పరిధిలోని మంచిర్యాల జిల్లాలో రాచెర్ల నుండి అర్జునగుట్ట మీదుగా వెచల్లి, రొయ్యలపల్లి, సిర్సా, అన్నారం వరకు 7 మీటర్ల వెడల్పుతో 7.4228 హెక్టార్లలలో బీటీ రోడ్డు నిర్మాణానికి సరైన వివరాలతో ప్రతిపాదనలు సమర్పించాలని తెలిపారు. జిల్లా నుండి జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, జిల్లా అటవీ అధికారి శివ్ ఆశిష్సింగ్, జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్ హాజరయ్యారు.

ప్రభుత్వ పాఠశాలను తనిఖీ చేసిన ఎంఈఓ

నవతెలంగాణ-జన్నారం

మండలంలోని అక్కపెల్లి గూడెంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలను ఎంఈఓ విజయ్ కుమార్ తనిఖీ చేశారు. బుధవారం పాఠశాలను సందర్శించి విద్యార్థులతో కలిసి ప్రార్థనలో పాల్గొన్నారు. అనంతరం తరగతి గదులను పరిశీలించారు. విద్యార్థుల ఉపాధ్యాయుల హాజరు పట్టికలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థులకు మంచి విద్యను బోధిస్తున్నారన్నారు. నాణ్యమైన మధ్యాహ్న భోజనాన్ని అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం జాజాల శ్రీనివాస్ పాల్గొన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
కుమురంభీం ఆసిఫాబాద్
గురువారం | జనవరి 30, 2025 | www.navatelangana.com

మహిళా శక్తి క్యాంటీన్‌లో నాణ్యత పాటించాలి

నవతెలంగాణ-ఆసిఫాబాద్



ఇందిరమ్మ మహిళా శక్తి పథకంలో భాగంగా ఏర్పాటు చేసిన క్యాంటీన్‌లలో నాణ్యత పాటించాలని కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. బుధవారం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన క్యాంటీన్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్యాంటీన్‌లో ఆహార పదార్థాల నిర్వహణలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని, క్యాంటీన్‌కు వచ్చే వారికి రుచికరమైన ఆహారం అందించాలని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి దత్తారాం, జిల్లా ప్రాజెక్టు మేనేజర్ రామకృష్ణ, క్యాంటీన్ నిర్వాహకులు స్వరూప రాణి పాల్గొన్నారు.

చెరువులు, కుంటల పరిశీలన

నవతెలంగాణ-పెంచికల్‌పేట్



మండలంలోని కమ్మర్గం గ్రామపంచాయతీ పరిధిలో గల చెరువులను, కుంటలను ఇరిగేషన్ అధికారులు డీఈ భద్రయ్య బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కమ్మర్గాం గ్రామంలోని కుమ్మరి కుంట, జమీలికుంట, పాలకుంట, మేకల లక్ష్మయ్య కుంటలను పరిశీలించారు. ఉమ్మడి జిల్లా ఎమ్మెల్సీ దండేవిఠల్ ఆదేశాల మేరకు చెరువుల మరమ్మతుల కోసం ప్రతిపాదనలు చేయనున్నట్టు డీఈ తెలిపారు. కార్యక్రమంలో ఇరిగేషన్ ఏఈలు మణితేజ, సాయి తేజ, వర్క్ ఇన్స్‌పెక్టర్ చంద్రశేఖర్, మాజీ సర్పంచ్ మధునయ్య గ్రామస్తులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) నూతన రాష్ట్ర కార్యదర్శికి శుభాకాంక్షలు



నవతెలంగాణ-ఆసిఫాబాద్

సంగారెడ్డిలో జరిగిన సీపీఐ(ఎం) రాష్ట్ర మహాసభల్లో భాగంగా ఆ పార్టీ రాష్ట్ర నూతన కార్యదర్శిగా ఎన్నికైన జాన్ వెస్లీకి జిల్లా పార్టీ కార్యదర్శి కూశాన రాజన్న ఆధ్వర్యంలో నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలు అమలు చేసే విధంగా ప్రజలను కలుపుకొని ప్రజా పోరాటాల నిర్వహించాలన్నారు. రాష్ట్ర కార్యదర్శిని కలిసిన వారిలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు దుర్గం దినకర్, కోట శ్రీనివాస్, జిల్లా కమిటీ సభ్యులు కోరంగే మాలశ్రీ ఉన్నారు.

అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే



నవతెలంగాణ-రెబ్బెన

మండలంలోపి ఇందిరానగర్ గ్రామంలో వెలసిన శ్రీ కనక దుర్గా దేవి స్వయంభూ శ్రీమహంకాళీ దేవస్థానంలో మౌని అమావాస్య సందర్భంగా అమ్మవారిని, కాల భైరవ స్వామిని ఎమ్మెల్యే కోవ లక్ష్మీ దర్శించుకున్నారు. పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులు గుమ్మడికాయ దీపాలు వెలిగించి హారతులు ఇచ్చి స్వీట్ నైవేద్యంగా పెట్టి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ఆలయ అర్చకులు దేవర వినోద్ స్వామి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు మోడెమ్ తిరుపతి గౌడ్, భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

సమ్మక్క సారలమ్మ గద్దేలను దర్శన

మండలంలోని నక్కలగుడ గ్రామంలోని సమ్మక్క సారలమ్మ గద్దేలను ఎమ్మెల్యే కోవ లక్ష్మీ దర్శించుకున్నారు. అమ్మవార్లకు ముడుపులను సమర్పించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. రానున్న రోజుల్లో భక్తులకు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

కొనసాగుతున్న ఎంపీపీ క్రీడా పోటీలు

నవతెలంగాణ-ఆసిఫాబాద్

మాజీ ఎంపీపీ మల్లికార్జున్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మండల స్థాయి ఎంపీపీ క్రీడా పోటీలు జిల్లా కేంద్రంలో అంబరాన్నంటేలా కొనసాగుతున్నాయి. మండలంలోని అన్ని ప్రభుత్వ ప్రయివేటు పాఠశాలల నుండి పెద్ద ఎత్తున విద్యార్థులు క్రీడలకు హాజరయ్యారు. బాలికల పాఠశాల మైదానంలో బాలికలకు, బాలుర పాఠశాల మైదానంలో బాలురకు విడివిడిగా క్రీడా పోటీలు నిర్వహిస్తున్నారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన విద్యార్థులకు భోజన వసతి కల్పించారు. ఈ సందర్భంగా మాజీ జడ్పీటీసీ అరిగెల నాగేశ్వర్‌రావు, మాజీ ఎంపీపీ మల్లికార్జున్ మాట్లాడుతూ మూడు సంవత్సరాల నుండి సంప్రదాయ బద్ధంగా వస్తున్న ఎంపీపీ క్రీడా పోటీల ద్వారా విద్యార్థుల్లోని క్రీడ నైపుణ్యం వెలికి తీసే అవకాశం తనకు రావడం సంతోషంగా ఉందన్నారు. అందరి సహకారంతో భవిష్యత్తులో కూడా ఇలాగే క్రీడా పోటీలు నిర్వహించనున్నట్లు వివరించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం సుభాష్, సింగిల్ వీండో వైస్ ఛైర్మెన్ ప్రహ్లద్, నాయకులు జయరాజ్, వెంకన్న, అంకుష్, మల్లేష్, పీడీలు, పీఈటీలు పాల్గొన్నారు.

నేడు బాలేశ్వరాలయ పుష్కర ఘాట్ ప్రారంభం

నవతెలంగాణ-ఆసిఫాబాద్

పట్టణ బాలేశ్వరాలయ సమీప పెద్దవాగు ఉత్తరవాహినీ వద్ద ప్రజల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన పుష్కర ఘాట్ ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రారంభించనున్నట్లు నవజ్యోతి సాంస్కృతిక సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు దండాయకుల సురేష్ కుమార్ తెలిపారు. భక్తుల సౌకర్యార్థం నీటి ప్రవాహాన్ని శుభ్రం చేసి, సిద్ధం చేయబడిన పుష్కర ఘాట్లకు నర్మద, సరస్వతి ఘాట్లుగా నామకరణం చేసినట్లు ప్రకటించారు. భక్తుల, స్నానాలకు, కూర్చోవడానికి, వస్త్రాలు మార్చుకోవడానికి వసతులు ఏర్పాట్లు చేశామని వివరించారు. ప్రతి సంవత్సరం రథసప్తమికి పెద్ద ఎత్తున జాతర జరగనున్న నేపథ్యంలో ఈ పుష్కర ఘాట్లు ఎంతగానో పనిచేస్తాయని భక్తులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

ఏఐటీయూసీ డైరీని ఆవిష్కరించి జీఎం

నవతెలంగాణ-రెబ్బెన

ఏఐటీయూసీ-2025 డైరీని సింగరేణి బెల్లంపల్లి ఏరియా జనరల్ మేనేజర్ ఎం శ్రీనివాస్, ఎస్ఓటూ జీఎం రాజమల్లు ఆవిష్కరించారు. కార్మికుల హక్కులతో పాటు సంస్థ లాభాల కోసం ఏఐటీయూసీ కృషి చేయాలని ఈ సందర్భంగా జీఎం నాయకులకు సూచించారు. కార్యక్రమంలో ఖైరుగిడా పీఓ నరేందర్, ఏఐటీయూసీ బెల్లంపల్లి రీజియన్ అధ్యక్షుడు బోగే ఉపేందర్, మండల కార్యదర్శి వెంకటేష్, నాయకులు సాగర్ గౌడ్, ఇగురపుసంతోష్, రఘు, సతీష్ పాల్గొన్నారు.

జిల్లాలో తక్షణమే ఎన్నికల కోడ్ అమలు

నవతెలంగాణ-ఆసిఫాబాద్

మెదక్-నిజామాబాద్-ఆదిలాబాద్-కరీంనగర్ నియోజకవర్గ పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చినందున జిల్లాలో తక్షణమే ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలు చేయడం జరుగుతుందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వెంకటేష్ ధోత్రే ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఎంసీసీ నిబంధనలను సమర్థవంతంగా అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. ఫిబ్రవరి 3న నోటిఫికేషన్ విడుదల, 10 వరకు నామినేషన్ల స్వీకరణ, 11న నామినేషన్ల పరిశీలన, 13 వరకు నామినేషన్ల ఉపసంహరణ, 27 ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్, మార్చ్ 3న ఓట్ల లెక్కింపు ఉంటుందన్నారు. మార్చి 8వ తేదీ వరకు ఎన్నికల కోడ్ అమలులో ఉంటుందని తెలిపారు. జిల్లాలోని ప్రతి ఒక్కరు ఎన్నికల ప్రవర్తన నియమావళిని తప్పనిసరిగా అనుసరించాలని, ఉల్లంఘిస్తే ఎన్నికల సంఘం నిబంధనల మేరకు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఎస్పీఎంలో గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించాలి



నవతెలంగాణ-కాగజ్‌నగర్

సిర్పూరు పేపర్ మిల్లులో వెంటనే గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికలు నిర్వహించాలని సీఐటీయూ ఆధ్వర్యంలో బుధవారం హైద్రాబాద్‌లో జాయింట్ లేబర్ కమిషనర్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి భూపాల్ మాట్లాడుతూ కాగజ్‌నగర్‌లోని ఎస్పీఎంలో గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికలు నిర్వహించేందుకు కార్మిక శాఖ ఏర్పాట్లు చేపట్టి, ప్రస్తుతం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని అన్నారు. గత ఏడాది నవంబర్‌లో మిల్లులోని అన్ని రిజిష్టర్డ్ కార్మికసంఘాలకు ఆదిలాబాద్ డిప్యూటీ లేబర్ కమిషనర్ లేఖలు పంపించి, వార్షిక నివేదికలను తీసుకుందని తెలిపారు. ఇప్పటికీ ఐదు నెలలు కావస్తున్నా డీసీఎల్ కార్యాలయం నుండి ఎలాంటి సమాచారం లేదని అన్నారు. మిల్లు పున:ప్రారంభం తర్వాత నుండి గుర్తింపు కార్మికసంఘం ఎన్నికల లేకపోవడంతో కార్మికులు తమ సమస్యలను ఎవరికి చెప్పుకోవాలో తెలియని అయోమయ పరిస్థితులలో ఉన్నారని, భయం భయంగా విధులు నిర్వర్తిస్తున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకొని మిల్లులో వెంటనే గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికలను సీక్రెట్ బ్యాలెట్ ద్వారా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. వినతిపత్రం అందించిన వారిలో సిర్పూరు పేపర్ మిల్లు మజ్దూర్ యూనియన్ ప్రధాన కార్యదర్శి కూశన రాజన్న, సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు పి మధు, రాష్ట్ర కమిటీ సభ్యులు వై సోమన్న, కె సతీష్ ఉన్నట్లు సీఐటీయూ జిల్లా కార్యదర్శి ముంజం శ్రీనివాస్ తెలిపారు.

విద్యార్థుల ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి

నవతెలంగాణ-సిర్పూర్(టి)

ప్రభుత్వాలు పేద ప్రజల పిల్లల విద్య, ఆరోగ్యంపై ప్రతి రూపాయిని సక్రమంగా అమలు చేయాలని కాగజ్‌నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ బాలికల పాఠశాలలో కలిసి పర్యటించారు. ఆవరణలో తిరిగి పాఠశాలలో నెలకొన్న సమస్యలను ప్రిన్సిపాల్ శారదను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు పలు సమస్యలను ఆమె దృష్టికి తీసుకెళ్లారు. పాఠశాలలో మరుగుదొడ్ల మూత్రశాలలపై ఆరా తీశారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ప్రతి విద్యార్థి కష్టపడి చదవాలని సబ్ కలెక్టర్ సూచించారు. పాఠశాలలో అన్ని సౌకర్యాలను ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. విద్యార్థులు తల్లిదండ్రుల కలలను సాకారం చేయాలని సూచించారు. విద్యార్థులు ప్రణాళిక బద్ధంగా చదివితే గమ్యాన్ని చేరుకోవచ్చని తెలిపారు. కష్టపడి చదివితే ఉన్నత ఫలితాలు సాధించవచ్చని విద్యార్థులకు ఉద్బోధించారు. విద్యార్థులకు అందుతున్న భోజన వసతి గురించి అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని మెనూ పాటించాలని ఆదేశించారు. ఈమె



వెంట తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీఓ సత్యనారాయణ, మండల మండల విద్యాధికారి వేణుగోపాల్, ఆర్ఐ మోహన్‌ఉన్నారు.

మండల సమాగ్రాభివృద్ధికి కృషి : ఎమ్మెల్యే



నవతెలంగాణ-కౌటాల

కౌటాల మండల సమాగ్రాభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే డా.పాల్వాయి హరీష్‌బాబు అన్నారు. మండలంలోని తాటిపల్లిలో ఏర్పాటు చేసిన పత్రిక సమావేశంలో మాట్లాడుతూ కౌటాల నుండి తుమ్మిడిహెట్టి వరకు బీటీ రెన్యువల్ కోసం రూ.8 కోట్ల 20 లక్షల నిధులు మంజూరు చేయించడం జరిగిందని తెలిపారు. టెండర్లు పిలిచి పనులు ప్రారంభిస్తామన్నారు. కనికి గ్రామంలో కృషి విజ్ఞాన కేంద్రం ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని, భూ కేటాయింపులు జరిగిన తర్వాత పనులు ప్రారంభిస్తామని పేర్కొన్నారు. దీని ద్వారా మారుమూల ప్రాంత రైతులకు వ్యవసాయ శాస్త్రవేత్తలు, పశువుల డాక్టర్లు నిత్యం అందుబాటులో ఉండి సేవలు అందిస్తారని తెలిపారు. బెల్లంపల్లి గడ్చిరోలి జాతీయ రహదారిలో భాగంగా కౌటాల మండలం నుంచి వెళ్లే జాతీయ రహదారి వలన ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని, అటవీ సమస్యలు పరిష్కరించి జాతీయ రహదారి పనులు ప్రారంభిస్తామన్నారు. సిర్పూర్ నియోజకవర్గ చిరకాల వాంఛ అయిన ప్రాణహిత ప్రాజెక్టు సాధన కోసం రాష్ట్ర సాగునీటి శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని కలవడం జరిగిందని, కొత్త డీపీఆర్ తయారుచేసి తుమ్మిడిహెట్టి వద్ద ప్రాజెక్టు నిర్మాణం జరిగితే బాగుంటుందని తెలియజేశామన్నారు. రాబోయే బడ్జెట్ అసెంబ్లీ సమావేశాల్లో ఈ విషయాన్ని ప్రస్తావిస్తానని పేర్కొన్నారు. వచ్చే నెలలో కౌటాలలో 132/33 కేవీ సబ్ స్టేషన్ ప్రారంభోత్సవానికి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను ఆహ్వానించానని, ఈ సబ్ స్టేషన్ ప్రారంభమైతే నియోజకవర్గం లోవోల్టేజ్ సమస్యలు తీరుతాయని తెలిపారు. మండలంలోని మిర్చి రైతులు పలు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని, వారికి కోల్డ్ స్టోరేజ్ వ్యవస్థ కోసం ప్రభుత్వంతో సంప్రదింపులు జరుపుతామన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు పలు సమస్యలు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ఈ సమావేశంలో బీజేపీ జిల్లా కార్యదర్శి బండి రాజేందర్ గౌడ్, జిల్లా కౌన్సిల్ మెంబర్ ఎల్ములే మల్లయ్య, మండల అధ్యక్షులు కుంచాల విజయ్, మాజీ ఎంపీటీసీ దుర్గం మోతిరాం, మాజీ సర్పంచ్ యశ్వంత్, తుకారాం, జాడి వసంత్, తిరుపతి గౌడ్, శ్రీనివాస్, శ్రీను, అశోక్, బండు పటేల్, తిరుపతి మేకల, నర్సింగ్ రావు, రావుజి, దత్తు, తిరుపతి, దేవాజి, భరత్, శంకర్, రామయ్య, శంకర్, శ్రీకాంత్, జనార్దన్, కొండయ్య పాల్గొన్నారు.

పలు పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

మండలంలోని పాత కన్నెపల్లి, కన్నెపల్లి, గురుడుపేట్ గ్రామాలలో పలు అభివృద్ధి పనులకు బుధవారం ఎమ్మెల్యే డా.పాల్వాయి హరీష్ బాబు శంకుస్థాపన చేశారు. ఎంజీఎన్ఆర్ఈజీఎస్ కింద మంజూరైన పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసి పనులలో నాణ్యత లోపం లేకుండా చూడాలని సూచించారు. పాత కన్నెపల్లి గ్రామంలో రూ.5 లక్షలతో సిసి రోడ్డు, కన్నెపల్లి గ్రామంలో కరెంటు లైన్ పొడిగింపు, గురుడుపేట్ గ్రామంలో రూ.5 లక్షలతో సిసి రోడ్డు పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో భాజపా జిల్లా కార్యదర్శి బండి రాజేందర్ గౌడ్, జిల్లా కౌన్సిల్ మెంబర్ ఎల్ములే మల్లయ్య, మండల అధ్యక్షులు కుంచాల విజయ్, మాజీ ఎంపీటీసీ దుర్గం మోతిరాం, మాజీ సర్పంచ్ శ్యామల, బుర్స నాగయ్య, తుకారాం, జాడి వసంత్, శివరాం, మేకల తిరుపతి, కమలాకర్, కట్ల జగదీష్, గ్రామస్తులు పాల్గొన్నారు. అదే విధంగా మండలం తలోడి, కౌటాల, తాట్పల్లి గ్రామాలలో ఎంజీఎన్ఆర్ఈజీఎస్ మంజూరైన పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే భూమి పూజ చేసి ప్రారంభించారు. తలోడి గ్రామంలో రూ.5 లక్షలతో సిసి రోడ్డు, కౌటాల గ్రామంలో రూ.5 లక్షలతో సిసి రోడ్డు, తాట్పల్లి గ్రామంలో రూ .5 లక్షలతో సిసి రోడ్డు నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు.

కుష్టు వ్యాధి నిర్మూలనే లక్ష్యంగా పనిచేయాలి

నవతెలంగాణ-ఆసిఫాబాద్

జిల్లాలో కుష్టు వ్యాధి నిర్మూలనే లక్ష్యంగా సిబ్బంది పని చేయాలని జిల్లా వైద్య శాఖ అధికారి సీతారాం స్పష్టం చేశారు. నేటి నుండి ప్రారంభం కానున్న కుష్టు వ్యాధిపై అవగాహన కార్యక్రమం (ఎస్ఎల్ఏసి)పై నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతూ లెప్రసీ వ్యాధి మైక్రో బాక్టీరియా లేప్రే అనే సూక్ష్మక్రిమి ద్వారా సంక్రమించే వ్యాధని, వ్యాధిగ్రస్తులకు శరీరం పాలిపోయి రాగి రంగు మచ్చలు, స్పర్శ లేకపోవడం, పాదాలు, చేతివేళ్లు తిమ్మి ర్లు వంటి లక్షణాలుంటాయన్నారు. బహుళ ఔషధ చికిత్స ద్వారా వ్యాధిని అరికట్టువచ్చన్నారు. నేటి నుండి జిల్లాలో ప్రారంభం అయ్యే కుష్టు వ్యాధి నివారణ పక్షోత్సవాలు ఫిబ్రవరి 13 వరకు కొనసాగుతుందని తెలిపారు. లెప్రసీ రహిత జిల్లాగా మార్చడానికి సిబ్బంది కృషి చేయాలని, అవగాహన కార్యక్రమాలు పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. అనంతరం సిబ్బందితో కుష్టు వ్యాధి నిర్మూలన ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో లెప్రసి ప్రోగ్రాం అధికారి డాక్టర్



అజిమోద్దీన్, ప్రోగ్రాం జిల్లా సహాయ అధికారి ఇస్లావత్ శ్యాంలాల్, ఇతర ప్రోగ్రాం అధికారులు పాల్గొన్నారు.

నిరంతర విద్యుత్ సరఫరాకు చర్యలు తీసుకోవాలి



నవతెలంగాణ-ఆసిఫాబాద్

రానున్న వేసవిలో నిరాటంకంగా, నాణ్యమైన విద్యుత్ సరఫరాను అందించడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని విద్యుత్ శాఖ జిల్లా నోడల్ అధికారి ప్రాజెక్టు జీఎం వాసుదేవ్ జిల్లా అధికారులను ఆదేశించారు. డిప్యూటీ సీఎం ఆదేశాలతో జిల్లా పర్యటనలో భాగంగా జిల్లా కేంద్రంలో విద్యుత్ శాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి విద్యుత్ కార్యాచరణ ప్రణాళిక పకడ్బందీగా చేయాలన్నారు. రానున్న వేసవిలో విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలన్నారు. ఇదే సందర్భంలో విద్యుత్ శాఖ అధికారులు చేపట్టిన వివిధ పనులను అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో గిరిజన ప్రాంతాలు ఎక్కువగా ఉండడంతో వాటిపై ప్రత్యేక దష్టి కేంద్రీకరించి విద్యుత్ సరఫరా చేయాలన్నారు. ఈ



కార్యక్రమంలో ఇన్చార్జి సూపరింటెంట్ ఇంజనీర్ వీరేశ, డివిజనల్ ఇంజనీర్ జీవరత్నన్, ఏడిఈ ఫిరోజ్ ఖాన్, ఏఈ లక్ష్మీరాజం ఇతర అధికారులు పాల్గొన్నారు.

ధరణి దరఖాస్తుల పున:పరిశీలనను పూర్తి చేయాలి

- కలెక్టర్ వెంకటేష్ ధోత్రే



నవతెలంగాణ-కాగజ్‌నగర్

ధరణి దరఖాస్తుల పున:పరిశీలన ప్రక్రియను వెంటనే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే ఆదేశించారు. బుధవారం కాగజ్‌నగర్ పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో డివిజన్‌లోని అన్ని మండలాల తహసీల్దార్‌లతో ధరణి దరఖాస్తుల పున:పరిశీలన ప్రక్రియపై సబ్ కలెక్టర్ శ్రద్ధా శుక్లాతో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ధరణి పోర్టల్‌లో వివిధ భూ సమస్యలపై అధికంగా దరఖాస్తులు వచ్చాయని, వీటిని బుధవారమే పరిష్కరించి ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని ఆదేశించారు. ప్రతీ సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో భూ సమస్యలపై అధికంగా ఫిర్యాదులు, దరఖాస్తులు వస్తున్నందున క్షేత్రస్థాయిలో సమగ్ర పరిశీలన జరుపాలని అన్నారు. ప్రతీ అధికారికి రెవెన్యూ చట్టాలపై పూర్తి అవగాహన ఉండాలని అన్నారు. వివిధ ధృవపత్రాల కోసం కార్యాలయాలకు వచ్చే దరఖాస్తుదారుల పట్ల కార్యాలయం సిబ్బంది మర్యాదగా వ్యవహరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డివిజన్‌లోని అన్ని మండలాల తహసీల్దార్‌లు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో లింగాపూర్ మాజీ ఎంపీపీ



నవతెలంగాణ-ఆసిఫాబాద్

డీసీసీ అధ్యక్షులు కొక్కిరాల విశ్వప్రసాద్, మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు సమక్షంలో లింగాపూర్ మండల మాజీ ఎంపీపీ ఆడె సవితా ప్రేమ్ కుమార్ బీఆర్ఎస్‌ని వీడి కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించి మాట్లాడుతూ ప్రజా సంక్షేమం కాంగ్రెస్‌తోనే సాధ్యమన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లడానికి కృషి చేయాలని సూచించారు. పార్టీలో చేరిన వారిలో యువ నాయకుడు పుర్కా మనీష్, సీనియర్ నాయకులు లాకావత్ బాబులు ఉన్నారు. కార్యక్రమంలో లింగాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జాదవ్ లోకేందర్, ఎస్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు చవాన్ సునీల్ కుమార్, మండల నాయకులు ఆత్రం అనిల్ కుమార్, సోయం ముకుంద్, పంగిడి మాజీ సర్పంచ్ ఆత్రం జాలీంషా, జైనూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పంద్రం శేకు, ఆసిఫాబాద్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మసాదె చరణ్ పాల్గొన్నారు.

క్రీడల్లో గెలుపోటములు సహజం



నవతెలంగాణ - తిర్యాణీ

క్రీడల్లో గెలుపోటములు సహజమని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు జువ్వాజి అనిల్ గౌడ్ అన్నారు. బుధవారం మండలంలోని మంగీ గ్రామంలో నిర్వహించిన వాలీబాల్ పోటీలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా స్వయంభుగా వెలిసిన జంగుభాయి నాగోబాను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ క్రీడల్లో గెలుపోటములు సహజమేనని, క్రీడల్లో రాణిస్తే జీవితంలో ఎంత పెద్ద ఇబ్బందులు వచ్చిన ధైర్యంగా ఎదుర్కొంటారన్నారు. క్రీడలతో మానసిక ఉల్లాసం, శారీరక దఢత్వం అలవడుతుందన్నారు. క్రీడాకారులు క్రీడల్లో పాల్గొనడానికి ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి వెళ్లడం వల్ల వారిలో స్నేహపూర్వక వాతావరణం ఏర్పడుతుందన్నారు. క్రీడల్లో పాల్గొనడం వల్ల ఆత్మస్థైర్యం, వ్యక్తిత్వం పెంపొందుతాయన్నారు. అనంతరం వాలీబాల్ పోటీ నిర్వాహకులు ఆయనకు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ప్రథమ స్థానంలో గెలుపొందిన జట్టుకు రూ.4016, ద్వితీయ స్థానంలో గెలుపొందిన జట్టుకు రూ.3016 కమిటీ సభ్యులు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు చిత్తారి సాగర్, యూత్ కాంగ్రెస్ మండలాధ్యక్షులు పున్నం హరీష్ కుమార్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు పడిగేల అమర్, ఖైర్ గూడ మాజీ సర్పంచ్ బాది రావు, యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు పోలిశెట్టి రాజశేఖర్, కాంగ్రెస్ మండల సీనియర్ నాయకులు పెరుమాండ్ల వెంకటేశం, బొల్లం శంకర్, వెద్మ శంకర్, బుద్దె విజయ్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ బొక్కనపెల్లి సాయికిరణ్, కాంగ్రెస్ నాయకులు రాయిసిడం వినోద్, సైదాం లచ్చన్న, కొర్వి రాహుల్ రంజిత్, కమిటీ సభ్యులు రాయి సిడం కాంతారావు, కిషన్, మోతిరామ్, అర్కా చిన్ను, రాయిసిడం రాజేష్ పాల్గొన్నారు.

ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో అన్నదానం

నవతెలంగాణ-కాగజ్‌నగర్



ఆర్యవైశ్య మహాసభ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బుధవారం కాగజ్‌నగర్ పట్టణంలోని అంబేద్కర్ చౌక్‌లో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అమావాస్యను పురస్కరించుకొని ఈ అన్నదాన కార్యక్రమం ప్రారంభించామని, 36 నెలల పాటు ప్రతీ అమావాస్య రోజున ఇది నిర్వహించనున్నట్లు మహాసభ జిల్లా అధ్యక్షులు రాచకొండ నాగేశ్వర్‌రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ, యువజన సంఘం జిల్లా నాయకులు, కాగజ్‌నగర్ పట్టణ ఆర్యవైశ్య, యువజన సంఘం నాయకులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఆదిలాబాద్
గురువారం | జనవరి 30, 2025 | www.navatelangana.com

పురుగుల మందు తాగి ఆత్మహత్య

నవతెలంగాణ-కాసిపేట



కాసిపేట గ్రామానికి చెందిన రత్నం రాజలింగు(56) పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నట్లు కాసిపేట ఎస్ఐ ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఎస్ఐ కథనం మేరకు. కాసిపేటకు చెందిన సింగరేణి రిటైర్డ్ కార్మికుడు రత్నం రాజలింగు గత కొంత కాలంగా ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్నాడు. వైద్య చికిత్సలు నిర్వహించుకున్నా తగ్గక పోవడంతో మనస్తాపం చెంది మంగళవారం రాత్రి ఇంటిలో ఎవరికీ చెప్పకుండా బయటికి వెళ్లాడు. బుధవారం ఉదయం కాసిపేట గ్రామ శివారులో గల టేకు చెట్ల ప్లాంటేషన్‌లో పురుగుల మందు తాగి ఆత్మ హత్య చేసుకొని చనిపోయాడు. స్థానికులు చూసి మృతుడి బంధువులకు సమాచారం ఇచ్చారు. మృతుడి కుమారుడు రత్నం అనువర్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ తెలిపారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

నవతెలంగాణ-కాసిపేట



మండల కేంద్రంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రత్నం ప్రదీప్ చేతుల మీదుగా లబ్దిదారులకు అందజేశారు. బుగ్గగూడెం అంజలికి రూ.29000, రేషవేణి ఓదేలు ముత్యంపల్లికి రూ.12000, ప్రవీణ్ కాసిపేటకు రూ.32000, శారద దేవాపూర్కు రూ.19000, భాగ్యమ్మ ముత్యంపల్లికి రూ.38000 మొత్తం రూ.1,24,000 అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ రౌతు సతయ్య, జనరల్ సెక్రెటరీ మైదం రమేష్, ఎస్సీ సెల్ అధ్యక్షులు గోలేటి స్వామి, గుండా రాజ్ కుమార్, వెంకన్న దేవేందర్, సల్మాన్, పోషన్న, సురేష్, మారం రాజ్ కుమార్ పాల్గొన్నారు.

ఎంపీడీఓ ఎంపఓ ఆలీం మృతికి సంతాపం

నవతెలంగాణ-కాసిపేట

కాసిపేట మండలంలో సుదీర్ఘ కాలంగా ఎంపీడీవోగా పని చేసి గత ఏడాది పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలంకు బదిలీపై వెళ్లిన ఎంపీడీ ఎంపఓ ఆలీం గుండెపోటుతో మృతి చెందడం పట్ల కాసిపేట మండలంలో విషాదఛాయలు అలుముకున్నాయి. ప్రతి రోజు ఏదో ఒక గ్రామంలో పర్యటించి సమస్యలు స్వయంగా తెలుసుకొని పరిష్కరిస్తూ నిత్యం ప్రజల మధ్య ఉన్న ఎంపీడీఓ ఎంపఓ అలీం హఠాత్మరణం పట్ల అధికారులు, ప్రజలు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మండల కేంద్రంలోని ముత్యంపల్లి క్రీడా మైదానంలో జరుగుతున్న క్రికెట్ ప్రీమియర్ లీగ్ సీజన్-2 వద్ద క్రీడాకారులు మౌనం పాటించి సంతాపం తెలిపారు. దీంతో పాటు ఆయా కార్యాలయాల్లో అధికారులు, సిబ్బంది. సంతాపం తెలిపారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నవతెలంగాణ-కాసిపేట

మండలంలోని గురువారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్ శాఖ ఏఈ స్వర్ణలత తెలిపారు. 33 కేవీ కొండాపూర్ డ్యామేజైన పాత అండర్ గ్రౌండ్ కేబుల్ తీసి వేసి కొత్తది మార్చేందుకు జరుగుతున్న పనుల కారణంగా విద్యుత్ అంతరాయం ఉంటుందని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

డీసీసీ అధ్యక్షునికి జైత్పూర్ గ్రామస్తుల సన్మానం

నవతెలంగాణ-ఆసిఫాబాద్

తమ జీపీని పైలట్ జీపీగా ఎంపిక చేసినందుకు వాంకిడి మండలం జైత్పూర్ గ్రామ పంచాయతీ వాసులు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు విశ్వప్రసాద్, మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కును జిల్లా కేంద్రంలో మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని తమ గ్రామాన్ని ప్రభుత్వ పథకాలకు పైలెట్ గ్రామపంచాయతీ ఎంపిక చేయడం సంతోషంగా ఉందన్నారు. నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి లబ్ధిదారునికి వస్తాయని, ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. కార్యక్రమంలో వాంకిడి మండల కాంగ్రెస్ అధ్యక్షులు గురునులె నారాయణ, ఓబీసీ సెల్ అధ్యక్షులు జబోరే గణేష్, గ్రామ అధ్యక్షులు కోలే పత్రూ, సదశివ్, గిర్మాజీ, నికూరే సంతోష్, మొహర్లె తిరుపతి, అనందరావ్, హనుమంతు, శ్యామ్ రావ్, మోతీరం, నారాయణ పాల్గొన్నారు.

విద్యార్థినుల నృత్యం అభినందనీయం

నవతెలంగాణ-ఆసిఫాబాద్

కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించిన భేటీ బచావో బేటి పడావో దశాబ్ది ఉత్సవాలు భాగంగా జిల్లా కేంద్రంలోని సెయింట్ మేరీ ఉన్నత పాఠశాల విద్యార్థినులు చేసిన స్వాగతం నృత్యం అభినందనీయమని అదనపు కలెక్టర్ దీపక్ తివారి అన్నారు. ఈ సందర్భంగా వారిని అభినందించారు. విద్యార్థినుల నృత్యం ఎంతో బాగుందని, రానున్న రోజుల్లో మరింత అభివృద్ధి చేసుకుని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఉపాధి కూలీల సమస్య పరిష్కారానికి కృషి

నవతెలంగాణ-ఆసిఫాబాద్

ఆసిఫాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని ఉపాధి కూలీల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు విశ్వ ప్రసాద్ అన్నారు. సందీప్ నగర్‌కు చెందిన ఉపాధి కూలీలు ఉపాధి పని కల్పించాలంటూ ఆయన ఇంటి ఎదుట నిరసన వ్యక్తం చేసి పరిస్థితి ఆయనకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ చట్టం ప్రకారం మున్సిపాలిటీలో పనులు చేయడానికి లేదని అయితే ఆసిఫాబాద్ మున్సిపాలిటీ ఏర్పాటు ఒక ప్రత్యేకమైనదని వివరించారు. గ్రామీణ నేపథ్యం కలిగిన మున్సిపాలిటీ కావడంతో 350 మందికిపైగా కుటుంబాలు ఉపాధి హామీపై ఆధారపడి జీవిస్తున్నాయని తెలిపారు. ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సడలింపు తీసుకువచ్చేలా ప్రయత్నం చేస్తామని, నూతనంగా ఏర్పడిన మంచిర్యాల నియోజకవర్గంలోని పలు మున్సిపాలిటీలో ఇదే పరిస్థితి ఉందన్నారు. దాంతోపాటు ఇక్కడ కూడా సమస్య పరిష్కరించే విధంగా కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు, పార్టీ మండల అధ్యక్షుడు మసాదే చరణ్, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు గుండా శ్యామ్, నాయకులు రఫిక్, కలీం, బబ్లు, శంకర్, కార్తీక్, శైలేందర్, ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీల్లో ఆర్ఎస్ఐ ప్రతిభ

నవతెలంగాణ-ఆసిఫాబాద్

తెలంగాణ రాష్ట్ర స్థాయి పోలీస్ క్రీడోత్సవాలలో జిల్లాకు సైక్లింగ్ విభాగంలో మూడో స్థానం, రెజ్లింగ్ విభాగంలోనూ మూడవ స్థానం సాధించి ఆర్ఎస్ఐ చుక్క రాజేష్ ప్రతిభ చాటగా ఎస్పీ డీవీ.శ్రీనివాసరావు ఆయనను అభినందించారు. జిల్లా ఏఆర్ హెడ్ క్వార్టర్స్‌లో ఆర్ఎస్ఐగా పనిచేస్తున్న చుక్క రాజేష్ కరీంనగర్‌లో జరిగిన మూడవ తెలంగాణా రాష్ట్ర పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్‌లో 20 కిలోమీటర్ల సైక్లింగ్‌లో మూడవ స్థానం పొందారని, 47నిమిషాల్లోనే 20 కిలోమీటర్ల సైక్లింగ్ విభాగంలో లక్ష్యాన్ని చేరారని, రెజ్లింగ్ 97 కేజీల (ఫ్రీ స్టైల్) విభాగంలోనూ మూడవ స్థానం కైవసం చేసుకున్నారని పేర్కొన్నారు.

ఇర్ఫాన్‌పై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-ఆదిలాబాద్‌రూరల్

ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఇర్ఫాన్‌పై పూర్తి స్థాయి విచారణ జరిపి చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని తుడుం దెబ్బ రాష్ట్ర కో కన్వినర్ గోడం గణేష్ డిమాండ్ చేశారు. ఆదివాసీ ఉద్యమాలలో గుర్తింపు పొంది ఉద్యమ నాయకుడు ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఓబీసీ, మైనార్టీ వర్గాల ప్రజలను కలుపుకొని ముందుకు పోతున్న వెడ్మ బొజ్జుపై వాట్సాప్, సోషల్ మీడియాలో చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తున్నామన్నారు. ఇర్ఫన్‌పై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పెందురు దాదిరావు, ప్రధాన కార్యదర్శి వేట్టి మనోజ్, పర్ధాన్ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు చెడుమకి సుభాష్, మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు గోడం రేణుక, విద్యార్థి సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సలాం వరుణ్, మహిళా సంఘం జిల్లా ఉపాధ్యక్షురాలు ఊయిక ఇంద్ర, ఉపాధ్యక్షులుపేందుర్ సంతోష్ పాల్గొన్నారు.

పాఠశాలలలో కరాటే శిక్షణ తరగతులు

నవతెలంగాణ-ఉట్నూర్

పట్టణంలోని ఎంపీయూపీఎస్ పాఠశాలలలో బుధవారం కరాటే శిక్షణ తరగతులు ప్రారంభమయ్యాయి. కరాటే మాస్టర్ బండారి రమేష్ మాట్లాడుతూ మగ, ఆడ పిల్లల ఆత్మ రక్షణకై బుడోక్ కరాటే శిక్షణను ఇస్తున్నామన్నారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



వంద శాతం అక్షరాస్యత మండలంగా తీర్చిదిద్దాలి

- అదనపు కలెక్టర్ సభావత్ మోతీలాల్

నవతెలంగాణ-కాసిపేట



వంద శాతం అక్షరాస్యత మండలంగా తీర్చిదిద్దడానికి జిల్లా అధికారుల సమన్వయంతో గ్రామ స్థాయిలో అధికారులు కృషి చేయాలని అదనపు కలెక్టర్ సభావత్ మోతీలాల్ సూచించారు. బుధవారం మండల కేంద్రంలోని ముత్యంపల్లి రైతు వేదికలో కలెక్టర్ కుమార్ దీపక్ ఆదేశాల మేరకు మండలంను 100 రోజుల్లో వంద శాతం అక్షరాస్యత మండలంగా తీర్చిదిద్దుతాం అనే కార్యక్రమంపై డీఆర్డీవో, డీపీవో, డీడబ్ల్యూవో, గ్రామ స్థాయి అధికారులకు ఒక రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఉద్దేశాన్ని, ప్రణాళికను, అమలు విధానాన్ని వివరించారు. అనంతరం అందరితో అక్షర ప్రతిజ్ఞను చేయించారు. మండలంలో సుదీర్ఘ కాలంగా పని చేసి అంతర్గామ్‌కు బదిలీపై వెళ్లిన ఎంపీడీఓ ఎంపఓ అలీం హఠాన్మరణం పట్ల మౌనం పాటించి సంతాపం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో వయోజన విద్య ప్రాజెక్ట్ అధికారి పురుషోత్తం నాయక్, డీఆర్డీఓ కిషన్, డీపీఓ దొంతినేని వేంకటేశ్వరరావు, బెల్లంపల్లి ఆర్డీఓ హరికృష్ణ, మంచిర్యాల ఆర్డీఓ శ్రీనివాసరావు, సీడీపీఓ స్వరూప రాణి, జిల్లా విద్య శాఖ క్వాలిటీ కో ఆర్డినేటర్ సత్యనారాయణ మూర్తి, తహసీల్దార్ భోజన్న, ఎంపీడీఓ సత్యనారాయణ సింగ్ పాల్గొన్నారు.

నాగాల పేరిట ఉద్యోగాలు కోల్పోవద్దు



నవతెలంగాణ-మందమర్రి

కార్మికులు విధులకు హాజరు కావాలని నాగాల పేరిట ఉద్యోగాలు కోల్పోవద్దని గని మేనేజర్ ప్రవీణ్ గైర్హాజరు కార్మికులకు సూచించారు. బుధవారం కేకే-5 గనిపై గైర్హాజరు కార్మికులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా మేనేజర్ ప్రవీణ్ మాట్లాడుతూ ఏ సంస్థలో లేని విధంగా సింగరేణిలో మంచి వేతనాలు ఉన్నాయని తెలిపారు. విధుల వద్ద ఏమైనా ఇబ్బందులు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. కొత్తగూడెం కార్పొరేట్ కార్యాలయం నుంచి గైర్హాజరు కార్మికులకు సంబంధించి సర్క్యులర్ వచ్చిందని తెలిపారు. దీనిలో భూగర్భ కార్మికులు ప్రతినెల 16 మస్టర్లు, ఉపరి తల కార్మికులు 20 మస్టర్లు తప్పకుండా చేయాలని పేర్కొన్నారు. గైర్హాజరు కార్మికులకు ప్రతినెల కౌన్సిలింగ్ ఉంటుందని చెప్పారు. తరచూ విధులకు గైర్హాజరు అయి మస్టర్లు లేని కార్మికులు డిస్మిస్ అయ్యే అవకాశాలు అధికంగా ఉంటాయని, కుటుంబాలు రోడ్డున పడతాయని దీనిని అర్థం చేసుకోవాలని అన్నారు. అనారోగ్యంతో పాటు ప్రమాదాల బారిన పడి గాయాలు మానిన ఒళ్ళు నొప్పులు ఉన్నటువంటి కార్మికులు వారి పరిస్థితిని తనతో పాటు పై అధికారుల దృష్టికి తీసుకు వెళితే కొద్ది రోజులు సర్ఫేస్లో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని చెప్పారు. పని లేకుండా విధులకు గైర్హాజరవుతూ కుటుంబాలకు ఇటు సింగరేణి సంస్థకు భారం కావద్దని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రక్షణాధికారి రమేష్ సంక్షేమ అధికారి మాస్కుల కార్తీక్, ఆఫీస్ సూపరింటెండెంట్ బుచ్చయ్య, గుర్తింపు సంఘం పిట్ కార్యదర్శి గాండ్ల సంపత్ పాల్గొన్నారు.

మోడ్రన్ దోబీ ఘాటుకు నిధులు కేటాయించాలి

నవతెలంగాణ-మందమర్రి



మోడ్రన్ దోబీ ఘాటుకు నిధులు కేటాయించాలని తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పాయిరాల రాములు ఎమ్మెల్యే వివేక్‌ను కోరారు. బుధవారం సింగరేణి స్కూల్ మైదానంలో గంగరాజుల రామచందర్ అధ్యక్షతన తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం పట్టణ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథులుగా తెలంగాణ రజక వత్తిదారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పాయిరాల రాములు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం రెండు కోట్ల నిధులతో ప్రవేశపెట్టిన మోడ్రన్ దోబీ ఘాట్ శంకుస్థాపన చేసింది కానీ ఇప్పటివరకు నిధులు కేటాయించకపోవడంతో రజకులకు తీవ్ర నష్టం జరుగుతుందని వాపోయారు. ఎమ్మెల్యే గడ్డం వివేక్ స్పందించి మోడ్రన్ దోబీ ఘాటుకు నిధులు కేటాయించాలని కోరారు. ఇందిరమ్మ పథకంలో రజకులకు బీసీ ఏ కోటాలో అర్హులైన వారికి కేటాయించాలని డిమాండ్ చేశారు. 50 సంవత్సరాల పైబడిన రజకులకు ప్రమాద బీమా వర్తింపజేయాలని, చనిపోయిన వారికి 5లక్షల ఎక్స్‌గ్రేషియా కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమం లో జిల్లా ఉపాధ్యక్షులు ముస్కె చందర్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సంగేపు హనుమంతు, మహిళా అధ్యక్షురాలు తోట కళావతి, ఆర్గనైజర్ సెక్రెటరీ ఆర్ రాములు, బండి పాపయ్య, కొత్త కొండ నరసయ్య పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమాలను పాటించాలి

- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



నవతెలంగాణ-నిర్మల్

ప్రజలందరూ రోడ్డు భద్రత నియమాలను ఖచ్చితంగా పాటించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. బుధవారం రోడ్డు భద్రత మాస ఉత్సవాల్లో భాగంగా, స్థానిక ఎన్టీఆర్ మినీ స్టేడియం నుంచి శివాజీ చౌక్ (మంచిర్యాల చౌరస్తా) వరకు వాహనాలతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎన్టీఆర్ మిని స్టేడియంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని మాట్లాడారు. ప్రజలందరు రోడ్డు భద్రత నియమాలు పాటించే విధంగా విస్తత అవగాహన కల్పించాలన్నారు. నిర్మల్‌ను రోడ్డు ప్రమాదాల రహిత జిల్లాగా మార్చాలన్నారు. జిల్లాలో ఇప్పటివరకు 26 ప్రమాదకర ప్రాంతాలను గుర్తించి, 23 ప్రాంతాల్లో ప్రమాదాల నియంత్రణ చర్యలను చేపట్టి ప్రమాద రహిత ప్రదేశాలుగా మార్చినట్లు తెలిపారు. హెల్మెట్ లేని డ్రైవింగ్, సీట్ బెల్ట్ లేని ప్రయాణం, మైనర్ డ్రైవింగ్ వంటి వాటిపై దష్టి సారించాలన్నారు. పోలీసు శాఖ సహకారంతో ఎప్పటికప్పుడు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టాలన్నారు. ఇప్పటికే జిల్లాలో 'గిఫ్ట్ ఎ హెల్మెట్' అనే కార్యక్రమాన్ని ప్రారంభించామన్నారు. మహిళలు వేడుకలు, పండుగలలో బహుమతులు, మిఠాయిలకు బదులుగా సోదరులకు హెల్మెట్‌లను బహుమతిగా ఇవ్వాలన్నారు. అనంతరం కార్యక్రమానికి హాజరైన వారికి కలెక్టర్, ఇతర అధికారులు కలిసి హెల్మెట్‌లను అందజేశారు. కార్యక్రమంలో భాగంగా తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులచే రోడ్డు భద్రత పై అవగాహన కలిగించేలా కార్యక్రమాలు నిర్వహించారు. ఇందులో ఎస్పీ జానకి షర్మిళ, అదనపు ఎస్పీలు రాజేష్ మీనా, ఉపేంద్రారెడ్డి, ప్రాంతీయ రవాణా అధికారి దుర్గాప్రసాద్, గ్రంథాలయ చైర్మన్ సయ్యద్ అర్జుమండ్ అలీ, ఆటో యూనియన్ అధ్యక్షుడు మల్లేష్, నిర్మల్ పట్టణ తహసీల్దార్ రాజు, డీవైఎఫ్ఓ శ్రీకాంత్ రెడ్డి, సహాయ మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్లు, ఎన్సీసీ విద్యార్థులు, డ్రైవర్లు, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రపంచ దేశాలు ఆదర్శంగా నిలుస్తోన్న భారత్

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

శాస్త్రసాంకేతిక రంగాల్లో భారతదేశం అద్భుతమైన విజయాలు సాధిస్తోందని, ప్రపంచదేశాలకే ఆదర్శంగా నిలుస్తోందని ప్రఖ్యాత శాస్త్రవేత్త విష్ణువరుల రామమూర్తి పేర్కొన్నారు. బాలలు భావిభాతర శాస్త్రవేత్తలుగా ఎదిగి మన దేశానికి సేవలందించాలని, దేశ కీర్తిని నలుదిశలా చాటాలని దిశా నిర్దేశం చేశారు. బుధవారం పట్టణంలోని కాన్వెంట్ హైస్కూల్‌లో ఇన్‌స్పైర్ ఇండియా పేరుతో స్పేస్, డిఫెన్స్ ఎక్స్‌పోకు సంబంధించి దాదాపు 25 అంతరిక్ష నమూనాలను ప్రదర్శించారు. వీటిపై విస్తత అవగాహన కల్పించేందుకుగాను విద్యార్థులకు సెమినార్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఆయన వక్తగా విచ్చేయగా, ముఖ్య అతిథిగా డీఈఓ ప్రణీత హాజరయ్యారు. ముందుగా మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం ఆజాద్ విగ్రహానికి పుష్పాంజలి ఘటించి ఘన నివాళ్లర్పించారు. శాస్త్రవేత్తగా ఆయన అందించిన సేవలను ఈ సందర్భంగా స్మరించుకున్నారు. ఆయనను ప్రతిఒక్కరూ స్ఫూర్తిగా తీసుకుని భావి భారత శాస్త్రవేత్తలుగా ఎదగాలని, సాంకేతిక విప్లవానికి నాంది పలకాలన్నారు. అనంతరం పాఠశాలల విద్యార్థులతో ప్రదర్శనలు తిలకింపజేసి వారిని ఉత్తేజ పరిచారు. వారి సందేహాలను నివత్తి చేశారు. ఈ కార్యక్రమంలో డైట్ కళాశాల వైస్ ప్రిన్సిపల్ కిరణ్‌కుమార్, కాన్వెంట్ హైస్కూల్ ప్రిన్సిపల్ మరియా రోజ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సోషల్ మీడియా అధ్యక్షుడి నియామకం

నవతెలంగాణ-బోథ్

బోథ్, సొనాల మండల బీఆర్ఎస్ సోషల్ మీడియా అధ్యక్షుడిగా సొనాల గ్రామానికి చెందిన భీమ్‌రావ్ పాటిల్ ను బుధవారం ఎమ్మెల్యే అనిల్ జాదవ్ నియమించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రధాన ప్రతిపక్షంగా ప్రజల తరపున ప్రభుత్వాన్ని ప్రశ్నించాలని, పేదలకు న్యాయం జరిగేలా గలెమెత్తలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ అబద్ధపు హామీలను ఎండగట్టాలన్నారు. పార్టీ కోసం కష్టపడే ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఉంటుందన్నారు. ఇందులో మాజీ ఎంపీపీ తుల శ్రీనివాస్, సొనాల గ్రామ కమిటీ అధ్యక్షుడు మునేశ్వర్ సోమన్న పాల్గొన్నారు.

కాంగ్రెస్‌కు నర్సారెడ్డి సేవలు మరువలేనివి

- డీసీసీ అధ్యకుడు కూచాడి శ్రీహరిరావు



నవతెలంగాణ-సారంగాపూర్

కాంగ్రెస్ పార్టీకి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ పీసీసీ అధ్యక్షుడు, మాజీ మంత్రి పొద్దుటూరి నర్సారెడ్డి చేసిన సేవలు వెలకట్ట లేనివని నిర్మల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు కూచాడి శ్రీహరిరావు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని మార్కెట్‌యార్డులో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దశరథ రాజేశ్వర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బొల్లోజి నర్సయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పీసీసీ మొదటి వర్ధంతి సభకు ఆయన హాజరై చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో పీసీసీ అధ్యక్షుడిగా, మంత్రిగా ప్రజలకు ఎంతో సేవచేశారన్నారు. ఆయన హయాంలో స్వర్ణ ప్రాజెక్టు నిర్మాణం, వ్యవసాయ మార్కెట్, నిర్మల్‌లోని ఐటీఐ, నిర్మల్ బస్టాండ్, జీవీ నర్సింహారావు సొసైటి పాఠశాల ఏర్పాటయ్యాయన్నారు. తన సొంత 55 ఎకరాల భూమిని నిరుపేద ప్రజలకు పంచిన మహానీయుడని కొనియాడారు. స్వర్ణ ప్రాజెక్టు వద్ద ఆ మహా నీయుని విగ్రహాన్ని పెట్టిందుకు వర్ధంతి సభలో సంతకాలు చేసి ఏకగ్రీవంగా తీర్మానించి డీసీసీ అధ్యక్షుడు శ్రీహరీరావుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ సయ్యద్ అర్జుమాండ్ అలీ, డీసీసీబీ డైరెక్టర్ నారాయణ రెడ్డి, మార్కెట చైర్మన్ అబ్దుల్ హది, పీసీసీ సభ్యులు సుదర్శన్, శేఖర్, పాల్గొన్నారు.

అవగాహన కార్యక్రమాలు అభినందనీయం



నవతెలంగాణ-ఇంద్రవెల్లి

ఐసీడీఎస్, షూర్ ఎన్జీఓ అవగాహన కార్యక్రమాలు అభినందనీయమని ఉట్నూర్ సబ్ కలెక్టర్ యువరాజ్ మర్మట్ అన్నారు. మండంలోని కెస్లాపూర్‌లో నాగోబా జాతర సందర్భంగా ఐసీడీఎస్, షూర్ ఎన్జీఓ ఆధ్వర్యంలో స్టాల్స్ ఏర్పాటు చేయగా, వాటికి సంబంధించిన కరపత్రాలను బుధవారం ఏఎస్పీ కాజల్, డీఎల్ఎస్ఏ కార్యదర్శి బి.సౌజన్యలతో ఆయన ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ జాతర సందర్భంగా షూర్ ఎన్జీఓ ఆధ్వర్యంలో బాల్యవివాహలు, బాలల అక్రమ రవాణా, బాల కార్మికులు అంశాల్లో కార్యక్రమాలు నిర్వహిస్తూ అవగాహన కల్పించడం అభినందనీమన్నారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు మంజులత, నిర్మల, విజయ, సీనియర్ అసిస్టెంట్ రాజేశ్వర్, షూర్ ఎన్జీవో జిల్లా కోఆర్డినేటర్ కె.వినోద్, ఫీల్డ్ సూపర్‌వైజర్ కిరణ్, ఐసీడీఎస్, మహిళాసాధికార సిబ్బంది, అంగన్వాడీ టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు.

వ్యవసాయ రోడ్లకు శాశ్వత మరమ్మతులు చేపట్టాలి

నవతెలంగాణ-ముధోల్

చేన్లకు వెళ్లే రోడ్లకు శాశ్వత మరమ్మత్తులు చేపట్టాలని ముధోల్ బీజేపీ నాయకులు తాటివార్ రమేష్ అన్నారు. బుధవారం మండలంలో గత సంవత్సరం వర్షాలకు దెబ్బతిన్న వ్యవసాయ రహదారులను ఉపాధి హామీ టెక్నికల్ అసిస్టెంట్ యోగేష్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను ఆయన అడిగి తెలుసుకున్నారు. రోడ్లు దెబ్బ తినడంతో రైతులు నాన ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని అన్నారు. సరైన రహదారులు లేక లక్షలలో పంట నేలపాలైందని గుర్తుకు చేశారు. వచ్చే జూన్ నాటికి వ్యవసాయ రహదారుల మరమ్మత్తులు చేపట్టాలని కోరారు. వ్యవసాయ రహదారుల మరమ్మత్తుల విషయమై ఎమ్మెల్యే దష్టికి తీసుకెళ్లనట్లు ఆయన పేర్కొన్నారు.

ఐసీఏఐ హైదరాబాద్ బ్రాంచ్ మేనేజింగ్ కమిటీకి ఆదిలాబాద్ వాసి

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్



ఐసీఏఐ హైదరాబాద్ బ్రాంచ్ మేనేజింగ్ కమిటీకి ఆదిలాబాద్ నుంచి సీఏ శైలేష్ ఖండేల్వాల్ ఎన్నికయ్యారు. 2025-2029 కాలానికి ఐసీఏఐ దక్షిణ భారత ప్రాంతీయ మండలి (ఎస్ఐఆర్సీ) హైదరాబాద్ బ్రాంచ్‌కు మేనేజింగ్ కమిటీ సభ్యునిగా పట్టణానికి చెందిన వ్యక్తి ఎన్నిక కావడం విశేషనీయం. ఆయన ఎన్నిక గర్వనీయమంటూ స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. పలువురు ఆయనను అభినందించారు.

నైజీరియాలో గుండెపోటుతో రుయ్యాడి వాసి మృతి

నవతెలంగాణ-తలమడుగు



రుయ్యాడి గ్రామానికి చెందిన గోనెల మహేందర్(56) నైజీరియాలో గుండెపోటుతో మంగళవారం మతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. గత 15 ఏండ్లుగా నైజీరియాలోని ఓ కంపెనీలో డిప్యూటీ జనరల్ మెకానికల్ మేనేజర్‌గా పని చేస్తున్నారు. కాగా ఆయన భౌతికకాయం రావడానికి మరికొద్ది రోజులు పట్టనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మతుడికి భార్య ఇద్దరు కుమారులు, కాగా మరో కుమారుడు అమెరికా నుండి రావాల్సి ఉంది. మతుడు మహేందర్ తండ్రి పోలీస్ శాఖలో పని చేసి పదవి విరమణ పొందారు. ప్రస్తుతం వారి కుటుంబం జిల్లా కేంద్రంలోని భుక్తాపూర్‌లో నివాసం ఉంటుంది. దీంతో ఇటు రుయ్యాడిలో, అటు భుక్తాపూర్‌లో విషాదఛాయలు అలుముకున్నాయి. కుటుంబ సభ్యులు, స్నేహితులు కన్నీరుమున్నీరౌతు భౌతిక కాయం కోసం ఎదురుచూస్తున్నారు.

సీఎం, సీతక్క చిత్రపటానికి పాలాభిషేకం



నవతెలంగాణ-బోథ్

సోనాల మండల కేంద్రంలో బుధవారం ఆదివాసీ నాయకులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి సీతక్క చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఏ ప్రభుత్వం చేయని విధంగా రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు పథకాలు ప్రవేశపెట్టిందన్నారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా భూమిలేని పేదలకు వరం లాంటిదని అన్నారు. బీఆర్ఎస్ రేషన్‌కార్డులు ఇవ్వకుండా ప్రజలను మోసం చేసిందన్నారు. అభివద్ధికి పాటు పడుతున్న సీతక్క, బోథ్ నియోజకవర్గం ఇంచార్జి ఆడే గజేందర్‌లకు కతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఇశ్రు పటేల్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గాజుల పోతన్న, విజయ్ భాస్కర్ రెడ్డి, బత్తుల రమేష్, దేవిదాస్, లాలూ రామ్, శ్రీధర్ ముండే, కసిరి శంకర్, బండు, జాకేష్, గంగాధర్ పాల్గొన్నారు.